17వ వసంతంలో
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 9 జులై 2024 | పేజీలు 11

## పళ్లికొండేశ్వర స్వామి సేవలో తిరుపతి కలెక్టర్, సత్యవేడు ఎమ్మెల్యే



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నాగలాపురం మండలం సురుటుపల్లి పళ్లికొండేశ్వర స్వామిని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు కలెక్టర్, ఎమ్మెల్యేలకు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఆలయంలో కొలువుదీరిన స్వయంభూ శ్రీవాల్మీకేశ్వర స్వామి, మరగదాంబిగా అమ్మవారు, దాంపత్య దక్షిణామూర్తి, ప్రదోష నందీశ్వరుడు, శ్రీ మంగళ దేవి సమేత పల్లి కొండేశ్వర స్వామిలను దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు కార్తికేయ గురుక్కల్ ఆలయ స్థల పురాణంను కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్జీలను సకాలంలో అర్థవంతంగా పరిష్కరించాలి

### ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 115 అర్జీలు

### కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సకాలంలో అర్థవంతమైన పరిష్కారం చూపాలని, అలసత్వం సహించేది లేదని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యలపరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్, డిఆర్ఓ పెంచల్ కిషోర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మురళి, దేవేంద్ర రెడ్డి, కోదండరామి రెడ్డితో కలిసి జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే పబ్లిక్‌గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టంలో భాగంగా కలెక్టరేట్లో ప్రజల నుంచి ఫిర్యాదులను పరిష్కారానికిచర్యలు తీసుకుంటున్నామన్నారు. కలెక్టరేట్‌కి వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి అర్జీదారునికి ముందుగా ఒక టోకెన్ జనరేట్ చేసి టోకెన్ ఆధారంగా ఎవరు ముందు వస్తే వారి అర్జీని స్వీకరించడం జరుగుతుందన్నారు. టోకెన్ పొందిన వారిని వెయిటింగ్ ఏరియాలో సముచితంగా కూర్చోబెట్టి వారికి కేటాయించిన టోకెన్ బట్టి ఒక క్రమపద్ధతిలో వారి దగ్గర నుంచి అర్జీలను ఎండార్స్మెంట్ మేరకు సంబంధిత అధికారులు అక్కడికక్కడే ప్రత్యక్షంగా పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరికి ఎటువంటి సమస్యలు ఉన్న ప్రతి సోమవారం కలెక్టరేట్‌కి వచ్చి వారు ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఉదయం 10 నుంచి

## పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్‌కు వచ్చిన సమస్యలను

# సత్వరమే పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్‌కు వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని నూతన భవనం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్, పి.శ్రీనివాసులు, డిఆర్ఓ బి.పుల్లయ్య, డ్వామా పీడీ రాజశేఖర్‌లతో జిల్లాలోని నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ కార్యక్రమానికి అందే సమస్యలపై సత్వరమే స్పందించడంతోపాటు నిర్ణీత గడువు లోపల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో బదిలీ అయిన ఉద్యోగులు

# ఉద్యోగ ధర్మం పాటించండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంలో వివిధ డిపార్ట్మెంట్లలో అర్హత లేని అధికారులు గత ప్రభుత్వ పాలనలో కొనసాగారు. ప్రస్తుతం అర్హత లేని అధికారులను కొనసాగిస్తే అవకతవకలే జరుగుతాయి. జవాబుదారి తనం ఉండదు. ఈ దేవస్థానానికి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఇఓగా ఉండాలి. అయితే పలు కారణాల వల్ల అంతకన్నా తక్కువ స్థాయి అధికారులు ఈఓలుగా కొందరు చలామణి కావడం జరిగింది. తక్కువ స్థాయి కలిగిన కొందరు సమర్థంగా పనిచేశారు. మరికొందరు అధికారపార్టీ నాయకుల కనుసన్నల్లో మెలిగారు. వారుచెప్పిందే వేదం అన్నట్లుగా వ్యవహరించారు. దీంతో అర్హత లేని సిబ్బందిని అందలం ఎక్కించారు. తెల్ల చొక్కా, తెల్ల ప్యాంటు లేదా పంచ కట్టుకొని ఎమ్మెల్యేలు, మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో ఆలయంలో ప్రోటోకాల్ విధులు నిర్వహించారు. దీంతో వారికి ఎక్కడలేని పరపతి పెరిగినట్లుగా భావించుకుంటున్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ వారిని ప్రోటోకాల్ విధులకు ఉపయోగించడంతో ఈ పరిస్థితి దాపురించింది. రెండు రోజులక్రితం జరిగిన అంతర్గత బదిలీల్లో వారివారి మాతృసంస్థలకు కొంత మందిని, ప్రాధాన్యత లేని ఆదాయం లేని విభాగాలకు మరికొంతమందిని బదిలీ చేశారు. ఆ విభాగాల్లో పని చేయడానికి వారు బహిరంగంగా విముఖత చూపుతున్నారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తుల ఊరేగింపు సందర్భంగా దివిటీ పట్టడం, టోల్గేట్ వసూళ్లు చేయడం, డ్రైవర్లు, మొక్కలపెంపకం కోసం కేటాయించారు. దీంతో వారు అవమానానికి గురయ్యారు. ఇంతకాలం ఆలయంలో దర్జాగా వ్యవహరిస్తే ఇటువంటి విధులు నిర్వహించడమా! అంటూ బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. గత ప్రభుత్వంలో నాయకులతో రాసుకొని పూసుకొని తిరుగుతూ బినామీ పేర్లతో వ్యాపారాలు చేయడం, అయ్యవార్ల వద్ద వసూళ్లు చేసి నాయకులకు ముట్టజెప్పి కమీషన్లు తీసుకోవడం. అడ్డదారుల్లో దర్శనాలుచేయించడం బాగా ఆర్జించడం లాంటి కార్యక్రమాలు జరిగాయి. ఇవన్నీ అధికారులకు తెలిసినా ఏమాత్రం చర్యలు తీసుకోలేదు. ఇంతకాలం మంత్రులు, న్యాయమూర్తుల పక్కన తిరిగిన వీరు ఒక్కసారిగా దివిటీ పట్టడం, వాహనాలకు డ్రైవర్‌గా వెళ్లడం, నీళ్లుమోయడం, మొక్కలను సంరక్షించడం అంటే నామోషీగా భావిస్తున్నారు. రాజకీయ నాయకుల నుంచి పైరవీలు ప్రారంభించారు. ఆ విధులు కాకుండా ఇతర విధులు కేటాయించాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. ఊరేగింపుల సందర్భంగా ఉచితసేవకులు దివిటీలు పడుతున్నారు. కొత్తగా జరిగిన బదిలీల్లో దివిటీలు పట్టేందుకు విధుల్లో చేరతారా లేదా అనేది ఆలయంలో చర్చనీయాంశమైంది. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే పూర్తి వివరాలు సేకరించి వారి వారి మాతృ సంస్థలో విధులు ఉద్యోగాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని శ్రీకాళ



## సేవకునిలా పనిచేస్తా

### టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు



వివరాలు 5లో

## పోలీసుల ప్రజా పరిష్కార వేదికకు 73 ఫిర్యాదులు

### జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు



వివరాలు 8లో

## మొక్కు తీర్చుకున్న తెలుగుదేశం నేత మహేశ్వర్ రెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందితే తలనీలాలు సమర్పిస్తానని శ్రీకాళహస్తి మండలం బొక్కసింపాలెం చెందిన మహేశ్వర్‌రెడ్డి కోదండ రామాలయంలో మహేశ్వర్ రెడ్డి మొక్కులు తీర్చుకున్నారు. సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల



సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందితే తలనీలాలు సమర్పిస్తానని శ్రీకాళహస్తి మండలం బొక్క సింగపాలెం చెందిన మహేశ్వర్ రెడ్డి కోదండ రామాలయం మొక్కుకున్నారు. ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలుపొందడంతో నేడు కోదండరామపురం ఆలయం లో తన మొక్కును తీర్చుకొని స్వామివారికి తలనీలాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రుషిత రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కోదండరామపురం ఆలయంలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చెంచయ్య నాయుడు, కామేష్ యాదవ్, బత్తి రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, బొల్లినేని జగన్నాథ నాయుడు, రవి, గ్రామ యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలతో వలసలు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం గుండేలి గుంట పంచాయతి అల్లూరి సీతారామరాజు ఎస్టీ కాలనీలో దాదాపు నలభై కుటుంబాలు నివసిస్తున్నాయి. ఆ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామ దేవతగా పూజిస్తున్న వేపచెట్టు ఎండి పోవడం జరిగింది. దీనికి తోడు గత నెలలో ఎండలు ఎక్కువగా ఉన్నందు వలన డీ హైడ్రేషన్ వచ్చి కొంత మంది అస్వస్థతకు గురి కావడం అలుసుగా తీసుకుని కొంతమంది వారి అజ్ఞానాన్ని



అవకాశంగా చేసుకుని మూఢ నమ్మకాలతో గ్రామ దేవత పిశాచిగా మారిందని చెప్పి ఇక్కడ ఉంటే అందరికీ ప్రమాదం అని భయభ్రాంతులకు గురి చేసి అక్కడి నుండి కొన్ని కుటుంబాలు వెళ్లిపోయేలా చేశారు. ఈ విషయం పక్కన ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల దృష్టికి రావడంతో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల ఉపాధ్యాక్షులు సదరు పాఠశాల గణిత సహాయకులు కె.మునీశ్వర రెడ్డి, మండల కార్యదర్శి సదరు పాఠశాల సాంఘిక శాస్త్ర సహాయకులు చెంచయ్య ,జన విజ్ఞాన వేదిక సభ్యులు జీవశాస్త్ర సహాయకులు మస్తాన్ రావు పాల్గొని గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మూఢ నమ్మకాలను నమ్మ వద్దని ,గ్రామస్తులతో భయాన్ని పోగొట్టడానికి ఎండిపోయిన చెట్టుకు పక్కన మరో చెట్టును నాటడానికి వారిని సమాయత్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఘనంగా వైయస్ఆర్ జయంతి

**బుచ్చినాయుడు కండ్రిగ/వరదాయపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలో వై ఎస్ ఆర్‌సిపి పార్టీ కార్యాలయంలో దిగవంత ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్, వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్‌కట్ చేయ



డం జరిగింది. అనంతరం మండల కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంచారు. కార్యక్రమంలో సత్యవేడు సోషల్ మీడియా కో కన్వీనర్ వేలూరు రాకేష్, ఎం.పి.పి మేకల సుబ్బలక్ష్మి, నాయకులు గురవయ్య ఏఎంసి చైర్మన్ ఉగ్గుమూడి గురునాధం (సంధ్య), మణి నాయుడు, గోపాల్ రెడ్డి,రవిరెడ్డి,వైస్ ఎంపీపీ బాబురెడ్డి,పరంధామయ్య, మణి, ప్రసాద్ పాల్, అజయ్ రెడ్డి,కోటేశ్వర్ రావు, సాయినాయుడు, జయనాయుడు,భాస్కర్ రెడ్డి, గురవయ్య, సర్పంచ్ ప్రసాద్, యువజన విభాగం హేమంత్, వెంకటేష్, శివ కిరణ్ పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి



**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం గూడలి గ్రామంలోని సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద సోమవారం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వైస్సార్సీపీ నాయకులు నివాళులు అర్పించిన స్వీట్లు పంచారు.వేమారెడ్డి షనీల్ రెడ్డి ఆధ్వర్యం లో జయంతి వేడుకలు నిర్వహించారు. షనీల్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత స్వర్గీయ వైస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలను, సంక్షేమం ఎప్పటికి చిరస్థాయి గా నిలిచి పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో గూడలి ఉపసర్పంచ్ పల్లెమల్లు విజయసారధి రెడ్డి, వరదా రెడ్డి, జనార్దన్ రెడ్డి, కోట మహేష్, లక్కు కృష్ణారెడ్డి, గుంటి రాఘవ, నరసయ్య, వైస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీలను సకాలంలో అర్థవంతంగా పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

మధ్యాహ్నం వరకు వారి సమస్యను విన్నవించుకోవచ్చునని, తద్వారా వారి సమస్యలను పరిష్కారమయ్యే విధంగా చూస్తామన్నారు.

**శాఖల వారీగా అర్జీలు....** రెవెన్యూ శాఖ - 57, డీపీఓ- 10, జిల్లా ఉపాది శాఖ -1, డిఆర్‌డిఏ-4, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం-1, ఏ.పి.ఎస్.డబ్ల్యు,ఆర్.ఈ ఐ.ఎస్-14,ఎస్.హెచ్.ఓ-2, డబ్ల్యుడిసిడబ్ల్యు ప్రాజెక్ట్ డైరెక్టర్ - 1, పోలీస్ శాఖ - 5, జిల్లా ఫారెస్ట్ ఆఫీస్ -2, మునిసిపాలిటి -2, అగ్రికల్చర్-1, ఎంపిడిఓ-2, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్దుల శాఖ-1, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్-6, పీడీ ఎన్‌హెచ్ఏఐ-2, డిఎంహెచ్ఓ-1, డి.ఈ.ఓ-1 జిల్లా వెనుక బడిన తరగతులు -1, ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ టీటీడీ-1, వెరసి మొత్తం 115 అర్జీలు అందాయని, సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా నాణ్యతగా, అర్థవంతంగా పరిష్కరించాలని వివిధ శాఖలకు సంబందించిన అధికారుల ను కలెక్టర్ ఆదేశించారు.

# హుస్సేన్ సేవలు మరువలేనివి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కావలి హుస్సేన్ సేవలు మరువలేనివని ఆంధ్రప్రదేశ్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మెరుం వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. సోమవారం తెల్లవారు జామున నాయుడుపేట సమీపంలో ఉన్న బిరధవాడ వారి నివాసంలో హుస్సేన్ గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం ఆయన భౌతిక కాయానికి వెంకటసుబ్బయ్య ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ గురుకుల పాఠశాల లో విద్యార్థుల సమస్యలపై హుస్సేన్ అనేక పోరాటాలు చేశారని ఆయన చెప్పారు. పుత్తూరు అంబేద్కర్ గురుకుల పాఠశాల గేటు వద్ద ఆ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ కాపలా ఉండగా గమనించిన హుస్సేన్ అప్పటి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు దృష్టికి తీసుకు వెళ్లి సెక్యూరిటీస్‌ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పీలేరు గురుకుల పాఠశాలలో చిన్న నోట్ బుక్స్ కుప్పలు తెప్పలుగా పడి ఉండడంతో నోట్ బుక్స్ భారం విద్యార్థుల తల్లిదండ్రులపై పడకూడదని వెంటనే నక్క ఆనంద్ బాబు ద్వారా విద్యార్థులకు లాంగ్ నోట్ బుక్స్ తీసుకొచ్చిన ఘనత హుస్సేన్‌కె దక్కిందని వెంకటసుబ్బయ్య అన్నారు. విద్యార్థుల కాస్మోటిక్ చార్జెస్ 80 రూపాయలు ఉండగా 160 రూపాయలకు పెంచేలా కృషి చేశారని చెప్పారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కింద విద్యార్థులకు చికెన్ ను వారంలో రెండు రోజులు పెట్టేలా కృషి చేశారని, అలాగే గురుకుల విద్యార్థులకు వారానికి మూడు రోజులు పండ్లు పంపిణీ చేసేలా పోరాటం చేసినట్లు చెప్పారు. గతంలో గురుకుల పాఠశాల విద్యార్థులకు రెండుజతలు ఇచ్చేవారని హుస్సేన్ పోరాటం ఫలితంగానే నాలుగు జతల యూనిఫామ్ ఇవ్వడం జరిగిందన్నారు. నివాళులర్పించిన వారిలో ఆంధ్రప్రదేశ్ పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గంధం చంద్ర, టిడిపి సీనియర్ నాయకుడు చెరుకూరి శంకర్ నాయుడు పాల్గొన్నారు.



## కలెక్టర్‌కు చౌహాన్‌నాయక్ ఘనసన్మానం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టర్గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేష్‌ను సోమవారం బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు టిడిపి నేత మూడే హరిచౌహాన్‌నాయక్ తిరుపతి కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ వెంకటేష్‌ను శాలువాగుచ్చాల తో ఘనంగా సత్కరించి అభినందించారు. ఏపీలో 36 లక్షల మంది గిరిజన ప్రజలు ఉన్నారన్నారు. రాష్ట్రంలో గిరిజనులు పెద్ద సంఖ్యలో ఉండటం వలన వారి సమస్యలను పరిష్కరించడంలో గత ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని బాధపడ్డారు. కొత్త ప్రభుత్వంలోనైనా గిరిజనుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తారీఖున ఘనంగా జరుపుకుంటున్నామని అలాగే ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. గిరిజనులే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆదివాస దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ నాయక్ వినోద్ రాథోడ్, రమేష్‌బాబు, సౌందర్య నాయక్, రాజానాయక్, గిరిజన నాయకులు పాల్గొన్నారు.



## పాడి రైతులకు అండగా తెలుగుదేశం పార్టీ

**మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మండల అధ్యక్షులు బాబు నాయుడు**

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అంటే రైతు పక్ష పార్టీ అని ఎప్పుడు రైతులకు అండగా వారి అభివృద్ధికి కృషి చేసే పార్టీగా దేశంలోనే తెలుగుదేశం పార్టీ గుర్తింపు తెచ్చుకుందని అలాంటి పార్టీ ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి రావడం ఎంతో మంది రైతులకు తమ జీవితాలు బాగుపడతాయని ఆశలు చిగురించాయని మండల అధ్యక్షులు బాబు నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు గిట్టుబాటు కల్పిస్తూ వారి అభివృద్ధి లో వారి వెన్నంటే ఉన్న తమ పార్టీ ఈ రోజుటికి కూడా ఆ మాటపై నిలబడే ఉందని అందుకు నిదర్శనం అధికారం చేపట్టి సరిగ్గా నెలలు గడవకముందే రైతులపై తనకు ఉన్న ఆప్యాయతను చాటుకున్నా ఏకైక నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అన్నారు. ముఖ్యంగా తన నియోజకవర్గంలోని ప్రజలు ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో, సిరిసంపదలతో సంతోషంగా ఉండాలని ఎప్పుడూ తాపత్రయపడే నారా చంద్రబాబు నాయుడు పాడి రైతులకు అందుబాటులోకి మొక్కజొన్న గింజలు వంటి వాటిని తీసుకొచ్చారు అని సోమవారం మండల కేంద్రమైన గుడిపల్లిలో పాడి రైతులకు దాన మొక్కజొన్న వంటి వాటిని రైతులకు అందించామని తెలిపారు. అదే విధంగా సొడిగానీపల్లి పంచాయతీలో ఉపాధి హామీ పనులను ఆయన చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు హేమాంబర్ గౌడ్, సర్పంచ్ గోపాల్, సుబ్బు, మంజునాథ్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొండమల్లీ శ్వర స్వామికి పాలాభిషేకం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని డిఆర్ఎన్ కండ్రిగ సమీపంలో అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న జ్ఞానప్రసూనాంబ సమేత కొండమల్లీశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి పాలాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు భక్తులకు తీర ప్రసాదాలు అందజేశారు. అనంతరం పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని



పురస్కరించుకొని వెదురుకుప్పం మండలంలో సోమవారం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన వెదురుకుప్పంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. మండలంలోని పచ్చికాపలం, దేవలంపేట, నల్ల వెంగనపల్లి, జక్కిదొన ప్రధాన కూడలిలో వైయస్సార్ జయంతి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి, రాష్ట్ర వైసిపి కార్యదర్శి బట్టే సుబ్రహ్మణ్యం, వైసీపీ నాయకులు గోవిందరెడ్డి, గోవిందు, జగదీశ్వర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పచ్చికాపలం బాలుర సాంఘిక సంక్షేమ వసతి గృహంలో పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని ప్రమీల విద్యార్థులకు సోమవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. డయేరియాపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులకు జాగ్రత్తలను తెలియజేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పట్టుబాల కృష్ణారెడ్డి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్‌కు చిత్రపటాలు బహూకరణ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎస్సై భారతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత రాజగోపాల, మురళీ మోహన్, చంగల్రాయులు, రుక్కు బాబు, రమేష్, సుబ్రహ్మణ్యం, గంగయ్యయాదవ్ పాల్గొన్నారు.

## లోబావి సెంటర్లో తాగునీరు, పుస్తకాల పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి పర్యటించారు. శ్రీకాళహస్తి పట్టణం లోబవి సెంటర్ కాలనీ వాసుల దాహార్తి తీర్చారు. శ్రీకాళహస్తి పట్టణం సార్వత్రిక ఎన్నికలలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు 27వవార్డు లోబావి



సెంటర్‌లో బోరు వేయించి ఇంటింటి కొళాయి ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తాగునీటి మోటర్ ప్రారంభోత్సవానికి హాజరైన బొజ్జల రిషితా రెడ్డి లోబవి సెంటర్ లో ప్రభుత్వ పాఠశాలలో నోటు బుక్స్ పంపిణి చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి శ్రీకాళహస్తి మండలం, బొక్కిసం పల్లెం గ్రామంలో వెలసియున్న కోదండరామేశ్వర స్వామిని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ 75వ జయంతి వేడుకలు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను చిట్టమూరు మండలంలో ఊరూరా సోమవారం ఘనంగా నిర్వహించారు. వైయస్సార్సీపి మండల అధ్యక్షులు సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రం కూడలి ప్రాంతమైన కొత్తగుంటలో మండల నాయకులతో కలిసి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, భారీ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిప్పల వెంకటయ్య,మండల కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్



సాహెబ్, పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి కస్తూరి రెడ్డి, వేమాల సుబ్బయ్య, పేటా రాజారెడ్డి, దేవారెడ్డి సుధాకర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, వాకాటి అష్విన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పుట్టా చెంచుబాబులతో పాటు ముఖ్య నేతలు, పలువురు పాల్గొన్నారు.

# మహానేతకు మరణం లేదు

**మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత మహా నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం వైయస్సార్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేశారు. జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి నియోజకవర్గ వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి వైయస్సార్ విగ్రహానికి పుష్పమాలాలు వేసి నివాళి అర్పించి అనంతరం కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది. బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తన చివరి శ్వాస వరకు ప్రజల కోసమే పనిచేసిన గొప్ప మనిషి అన్నారు. రాజన్న సంక్షేమ పథకాలతో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లోని మహిళలు,పేద ప్రజలు నాడు సుఖసంతోషాలతో జీవించారన్నారు. అదే తండ్రి బాటలో జగనన్న ఆంధ్ర రాష్ట్ర పేద ప్రజలకు, అక్క చెల్లెమ్మల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తండ్రికి తగ్గ తనయుడని నిరూపించుకున్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని నేడు మీరు గెలిస్తే రేపు మేము గెలుస్తామని ఎవరైనా సరే ప్రజలు ఇచ్చిన బాధ్యతను గుర్తుపెట్టుకొని పనిచేయాలన్నారు. అలాగే రాష్ట్రంలో వైయస్సార్ విగ్రహాలను తెలుగుదేశం పార్టీ వాళ్లు ధ్వంసం చేస్తున్నారని మీరు ధ్వంసంచేస్తే చెరిగిపోయే రూపం వైయస్సార్ ది కాదని ప్రజలందరూ వైయస్సార్‌ను తమ గుండెల్లో పెట్టుకున్నారని అన్నారు. వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలపై రాష్ట్రంలో జరుగుతున్న దౌర్జన్యాలకు స్వస్థ పలికే విధంగా తెలుగు దేశం అధిష్టానం చర్యలు చేపట్టాలని, అలాగే శ్రీకాళహస్తిలో వైఎస్సార్సీపీ కార్యకర్తలకు తాను ఎప్పుడు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నం వాసు నాయుడు, వయ్యాల కృష్ణారెడ్డి, పగడాల రాజు,గోర, ఫజల్,కంట ఉదయ్ కుమార్,పటాన్ ఫరీద్, ఉత్తరాజి శరవణ, గరికపాటి చంద్ర, ప్రభాకర రెడ్డి, గుణ, శ్రీవారి సురేష్,మున్నా, జయ శ్యామ్, పంతులు, మధురెడ్డి, గంగి రెడ్డి, పసల సుమతి, సునీత సింగ్, షర్మిల ఠాగూర్, జయశ్రీ, పుట్ట హరి,భారతి, లక్ష్మి దేవి, కొల్లూరు హరినాయుడు, యుగంధర్ రెడ్డి, పసల కృష్ణయ్య, గురూ నాగరాజు, డాక్టర్ శంకర్, ఆరిఫ్, శివ కుమార్ యాదవ్ గంగాధరం, విజయ్ కుమార్ రెడ్డి, గోపాల్ యాదవ్, చల్లా జయరామయ్య, కందటి ఈశ్వర్ రెడ్డి, రవి, రెడ్డిపల్లి మురళి, ప్రభాకం రెడ్డి, సాయిబాబ నాయుడు, మనీ నాయుడు, కామి వేంకటేశ్వరలు, కమలాకర్, రాజేంద్ర, నరేంద్ర, భాస్కర్, భక్త, చంద్ర, అస్లాం, మునీర్, మనీ, షరీఫ్, శ్రీరాములు గౌడ్, పులి రామచంద్ర, శ్రీనివాసులు నాయుడు, టైలర్ శ్రీనివాసులు, అంకయ్య, పూడి రవి, గురు నాగరాజు, కాగితాల వెంకటేష్, చింతా రాజేంద్ర, ప్రభాకర్, పత్తి మని,వల్లం గోపి, అట్ల రమేష్, ఆష కిరణ్, నాగార్జున రెడ్డి, శివయ్య,లోకనాథం రెడ్డి, మోహన్ రెడ్డి, రాజారెడ్డి, పుల్లయ్య పాల్గొన్నారు.

# 14 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

14 ఎర్రచందనం దుంగల స్వాధీనం చేసుకోవడంతో పాటు ఒక స్మగ్లర్‌ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ ఇన్చార్జి, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన విష్ణువర్ధన్ కుమార్ టీమ్ ఆదివారం తిరుపతి హెడ్ క్వార్డర్స్ నుంచి బయలుదేరి అన్నమయ్య జిల్లా కేవీ పల్లి మండలం పీలేరు అటవీ ప్రాంతంలోని ఎల్లమంద చేరుకుని, మంచాల మంద వైపు కూంబింగ్ చేసుకుంటూ వెళ్లారు. వీరు మారెళ్ల ఫారెస్టు బీటు పరిధిలోని పింఛానది సమీపం చేరుకునే సరికి కొంతమంది వ్యక్తులు తలపై ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు. టాస్క్‌ఫోర్సు పోలీసులు వారిని హెచ్చరించి చుట్టు ముట్టే ప్రయత్నం చేయగా, వారు దుంగలను పడేసి పారిపోయారు. వారిని వెంబడించి ఒకరిని పట్టుకోగలిగారు. పట్టుబడిన వ్యక్తి తమళ నాడు, వేలూరు జిల్లా ఆనైకట్టు ప్రాంతానికి చెందిన బలరామన్ పెరియస్వామి (44)గా గుర్తించి అరెస్టు చేశారు. అక్కడ పడి ఉన్న



14ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పట్టుబడిన వ్యక్తిని, ఎర్ర చందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తీసుకుని వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిహెచ్ రఫీ తెలిపారు.

## రక్షణ చట్టాలపై మహిళలకు అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సమాజంలో పెరుగుతున్న మోసాలు నేరాలపై సరైన అవగాహన లేక చాలామంది ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి మహిళల రక్షణకు అనేక యాప్‌లు, రక్షణచట్టాలు అండగా ఉన్నాయని, వాటిని వినియోగించుకొని రక్షణ పొందాలని అసోసియేట్



ప్రొఫెసర్ డాక్టర్ డి.ఉమాదేవి తెలియజేశారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉమెన్స్ స్టడీసెంటర్ ఆధ్వర్యంలో చెర్లోపల్లిలో మహిళల రక్షణయాప్, చట్టాలపై సోమవారం అవగాహన కల్పించారు. రోజురోజుకీ మోసాలు, నేరాలు, హింసలు కూడా పెరుగుతున్నాయని, అలాంటి మహిళలకు నేరాలపై సరియైన అవగాహన లేక చాలామంది ఇబ్బందులు పడుతూ ఆవేదన చెందుతున్నారన్నారు. అలాంటి వారి జీవిత గాధలను తెలుపుతూ మహిళల రక్షణకు యాప్‌లు, చట్టాలు అండగా ఉన్నాయిన్నారు. వాటిని ఉపయోగించుకొని మహిళలు రక్షణ పొందాలని, సెల్ ఫోన్లు వంటి ఆధునిక సాధనాల ద్వారా మహిళలు రక్షణ పొందే విధంగా పలుయాప్‌లు చట్టాలు ఉన్నాయని వివరించారు. వాటినీ గురించి పూర్తి అవగాహన పెంచుకొని అవసరమైనప్పుడు సద్వినియోగం చేసుకొని, రక్షణ పొందాలన్నారు. కొత్తగా అమల్లోకి వచ్చిన కొత్త నేర చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అది నియం వంటి వాటి గురించి తెలుపుతూ, ఆన్లైన్లో ఎఫ్ఐఆర్ నమోదు, ఆడియో, వీడియో సాక్షాల ప్రాధాన్యత, శిక్షల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిసి సురేష్ రెడ్డి, సంఘమిత్ర, మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసిస్టెంట్ డాక్టర్ ఎం.ఇంద్రాణి స్వయంసహాయక సంఘ మహిళలు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా నా కక్షిదారుడైన కొచ్చి శేషగిరిని మోసగాడు అని ప్రకటించిన దరిమళ ఈ ప్రకటన వెలువరించడం అయినది. నా కక్షిదారునికి సర్వే నెంబరు 13, 15, 17/2, 17/3, 17/5 లలో మొత్తం విస్తీర్ణం ఎకరాలు 175.75 సెంట్లు భూమిలో సగభాగం ఎకరాలు 87.87 సెంట్లు భూమికి సర్వ హక్కులు కలిగి ఉన్నారు. నా కక్షిదారునికి టైటిల్‌డిడ్ నెంబర్ 2937/1883 తేదీ 4.7.1883 ను అనుసరించి తదుపరి ఇనాం ఫెయిర్ రిజిస్టర్‌లో, రీసర్వే సెటిల్మెంట్ రిజిస్టర్లో, గెజిట్ నోటిఫికేషన్‌లలో మా కక్షిదారుని పూర్వీకుల పేర్లు నమోదయి ఉన్నది. ఓ.ఎస్. నెంబరు 448/2015 జూనియర్ సివిల్ జడ్జ్, తిరుపతి వారి కోర్టులో కూడా తేది 5.11.2018న పెర్మనెంట్ ఇంజక్షన్ జడ్జిమెంట్ నా కక్షిదారునికి అనుకూలమైన జడ్జిమెంట్ వేలువరించి ఉన్నారు. క్రింద కనిన హైకోర్టు ఆఫ్ ఏపి అమరావతిలో రిట్టు పిటీషన్ నెంబరు 47422/2018, 44839/2018, 16675/2020 లలో హైకోర్టు వారు మా కక్షిదారునికి అనుకూలంగా తీర్పు వెలువరించి ఉన్నారు మరియు సుప్రీంకోర్టు నందు SLP(C) 15009/2016 లో సుప్రీంకోర్టు నందు స్పెషల్ లీవ్ పిటీషన్ సివిల్ నెం.15009/2016 లో సివిల్ అప్పీల్ నెంబరు 4019/2018 సుప్రీంకోర్టు వారు నా కక్షిదారునికి అనుకూలంగా తీర్పు వెలువరించి ఉన్నారు. అంతేకాక స్పెషల్ ఎండోమెంట్ కమీషనర్, విజయవాడ వారు L.R. No.M1/11297/2008 తేదీ 23.9.2020 నా కక్షిదారునికి టైటిల్ని గుర్తించి ఉన్నారు అది కాక శ్రీహథిరాంజీ మఠం వారు కూడా L.R. No. B4/937/2018 తేది 06.03.2009 ప్రకారము నా కక్షిదారునికి హక్కును టైటిల్‌ను గుర్తించినారు. పై కనిన అన్ని విషయములలో కూడా నా కక్షిదారుని తరపున తేటతెల్ల మగుచున్నది. ఈ సందర్భంగా స్వామి హథిరాంజీ మఠం తరపున కస్టోడియన్ గా ఉండు రమేష్ అను అతను ఎటువంటి కోర్టు ఉత్తర్వులు లేకుండా అధికారములు లేకుండా నియంత లాగ వ్యవహరించి కట్టడం కూల దోసినారు. ఈ కూల దోశిన చర్య పై కనిన దావా తీర్పును కాల రాసినట్లు అగుచున్నది. ఈ కుట్ర పూరితమైన చర్య, చట్టాన్ని చేతికి తీసుకొని చేసిన ఈ చర్య కోర్టు ధిక్కారణ కిందకు వచ్చుచున్నది. నా కక్షిదారుని మోసగాడని వర్ణించుట చట్టరీత్యా నేరమని తెలియజేయడమైనది. నిరాధారమైన నిందను నా కక్షిదారుడు తీవ్రంగా పరిగణించుచున్నాడు. కావున నా కక్షిదారుడు తీసుకోబోవు చర్యలకు శ్రీమఠం కస్టోడియన్ రమేష్ గారు చట్టరీత్యా బాధ్యులగుదురని మరియు నా కక్షిదారుడు పై కనిన వారిపై పరువు నష్టం దావా వేయబోవుచున్నాడని కూడా తెలియ జేయుచున్నాము.

**దండపాణి,** న్యాయవాది, తిరుపతి
సెల్: 9502200693

## పేదరికం లేని సమాజ స్థాపనే ఎంపీ దగ్గుమల్ల ఏకైక లక్ష్యం

**- టీడీపీ నేత సౌందర్ రాజ్**

**చిత్తూరు, తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో పేదరికం లేని సమాజాన్ని స్థాపించాలన్న ఏకైక లక్ష్యంతో, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమల్ల ప్రసాదరావు ముందుకు సాగుతున్నారని టిడిపి నేత సౌందర్ రాజు తెలిపారు. సోమవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సౌందర్ రాజు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుని కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి సర్కార్ ఆశయాలు కనుగుణంగా పనిచేసేందుకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు కంకణ బద్ధులు కావడం శుభ పరిణామం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలకు చేయూతనిచ్చి వారికి అండగా నిలవాలనే సంకల్పంతో శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారని తెలియజేశారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులను ఆదర్శంగా తీసుకుని తాను కూడా ప్రజాసేవకు అంకితమవుతానని, ప్రజా సంక్షేమం కోరి ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను ప్రజలకు చేరువు చేస్తానని సౌందర్ రాజు తెలిపారు.



ఎంపీ దగ్గుమల్లను కలిసిన టీడీపీ నేత సౌందర్ రాజ్

## క్షేత్రస్థాయిలో పర్యటించిన ఎంపీ దగ్గుమల్ల

**- కుప్పం కృతజ్ఞత సమావేశానికి విచ్చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల**

**- కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్, దళిత ఉద్యమకారులు**

**కుప్పం, మేజర్ న్యూస్:** చిత్తూరు ఎంపీగా అఖండ మెజారిటీతో గెలిపించిన కుప్పం ప్రజలను కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేయడానికి విచ్చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావుని ఘనంగా సన్మానించిన ఎమ్మార్పీఎస్ దళిత ఉద్యమకారులు.అనంతరం పలు అంశాలను సమస్యలను ఎం.ఎస్.పీ నాయకుడు దేవరాజ్ మాదిగ ఎంపీ దృష్టికి తీసుకురావడంతో తక్షణమే సానుకూలంగా స్పందించి వెళుతున్న దారిలోనే బిఆర్ అంబేద్కర్ భవనాన్ని పరిశీలించి అనంతరం కడపల్లి వద్ద ఉన్న బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల దారి సమస్యను అలాగే హిందీ ఉపాధ్యాయుల మీద పాము కాటు విషయాన్ని ఆరా తీశారు. అనంతరం అక్కడే నిలబడి ఉన్న రోడ్లను పరిశీలించి విచారం వ్యక్తం చేసారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడతానని పసిపిల్లలకు న్యాయం చేసే విధంగా అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే శాంతిపురం మండలం దళితులు, మూడు మండలాల్లోనూ అంబేద్కర్ భవనాలు, రామాపురం తాగునీటి సమస్య, శాంతిపురంలో అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవానికి ఆర్థిక



సహకారం, శ్మశాన వాటికలు ఇలా ఎన్నో రకాల సమస్యలను ఆయనకు చెప్పడంతో అన్నిటికీ పరిష్కార మార్గం ఖచ్చితంగా చూపుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ నాయకుడు దేవరాజు, రామకుప్పం మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు గోవిందప్ప , దళిత ఉద్యమకారుడు ఎన్. బాల చంద్రబాబు, ఇతర సంబంధిత శాఖ నాయకులు పాల్గొన్నారు.

## టీటీడీ ఈవోకి శుభాకాంక్షలు

**- మర్యాదపూర్వకంగా కలిసిన - కిరణ్ రాయల్..**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జె.శ్యామల రావుకు జనసేన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఈవోను ఆయన చాంబర్‌లో జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్ పుష్ప గుచ్ఛాన్ని అందించి మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుమలలో మతాల పేరుతో దోచుకుంటున్నారని, అధికారులు అధికార దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మాజీ మంత్రుల టికెట్ల కుంభకోణంపై సమగ్రంగా విచారణ చేపట్టాలని, వీటిపై గతంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫిర్యాదు చేశామని, ఆయన టీటీడీని ప్రక్షాళన చేస్తామన్న మాటను గుర్తు చేసి, తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆకేపాటి సుభాషిని, సుమన్ బాబు, రుద్ర కిషోర్, దుర్గ పాల్గొన్నారు.

## కూటమి గెలుపునకు కృషిచేసి వారికే పదవులు

**- కుట్రలకు పాల్పడ్డవారికి శిక్ష తప్పదు - ఎమ్మెల్యే ఆరణి**

**- పార్టీలో కుట్రలు చేసిన వాళ్ళు ఆత్మపరిశీలన చేసుకోవాలి**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి విజయానికి కృషి చేసిన వారికి నామినేటెడ్ పదవులు దక్కుతాయని, పార్టీలో ఉంటూ పుట్రాళ్ళకు పాల్పడిన వారికి శిక్ష తప్పదని, ఆ విధంగా పార్టీలకు వ్యతిరేకంగా నడుచుకున్న వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయానికి కృషిచేసిన నేతలకు క్లస్టర్ల వారీగా జనసేన, తెలుగుదేశం, బిజెపి నేతలకు కృతజ్ఞతలు తెలిపేందుకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం 13,14,15 డివిజన్లకు సంబంధించిన టిడిపి క్లస్టర్ ఇన్చార్జ్ శ్రీధర్ వర్మ, జనసేన టౌన్ అధ్యక్షులు రాజా రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి వరప్రసాద్ ల ఆధ్వర్యంలో కృతజ్ఞతా సమావేశం బైరాగిపట్టెడలోని వైఖానస మండపంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను గజమాలతో ఎన్డీఏ కూటమి నేతలు సత్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎన్డీఏ



కూటమికి ఘనవిజయం అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. జనసేన నాయకుడు కిరణ్ రాయల్ మాట్లాడుతూ ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో చాల మంది కూటమి నాయకులు, కార్యకర్తలు జైలు కెళ్ళాల్సి వచ్చిందని చెప్పారు. అఖండ మెజార్టీతో గెలవడంలో ఎన్డీఏ కూటమి నేతల కృషి వెలకట్టలేనిదని ఎమ్మెల్యే అన్నారు. ఐదేళ్ళ జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనను ప్రజలు తిరస్కరించి ఎన్డీఏ కూటమికి ప్రజలు పట్టం కట్టారని తెలిపారు. తిరుపతి ఎన్డీఏ కూటమిలోకి ఏ పార్టీ వాళ్ళు చేరాలన్నా మొదట వార్డు, డివిజన్ స్థాయి నాయకులతో చర్చించాకే నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. ఎవరూ అభద్రతా భావానికి గురి కావద్దు. వారికి న్యాయం చేసే బాధ్యతను తీసుకుంటానని చెప్పారు. సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేడల అందుబాటులో ఉంటా... అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లను కలిసి పరిష్కరించుకుందామని కోరారు. తిరపతి ప్రతిష్టను దిగజార్చకుండా ప్రతి ఒక్కరూ పవిత్రతను కాపాడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం 18,19,20,21,22 డివిజన్ల సమావేశం యూత్ హాస్టల్‌లో జరిగింది. ఈ కార్యక్రమాల్లో టిడిపి క్లస్టర్ ఇన్చార్జీలు శ్రీధర్ వర్మ, సూరా సుధాకర్ రెడ్డి, మబ్బు దేవనారాయణ రెడ్డి, మురళీనాథ్ రెడ్డి, చినబాబు, జనసేననాయకులు రాజారెడ్డి. కిరణ్ రాయల్, ఆకేపాటి సుభాషిణి, బాబ్జీ, పవన్ , రమేష్, బలరామ్, పగడాల మురళీ, జీవన్, హిమమంత్, ప్రకాష్, మధు, మునస్వామి, బిజెపి నాయకులు వరప్రసాద్ పాల్గొన్నారు.

## పేద ప్రజల సమస్యల పట్ల వివక్ష చూపకండి

**- గతం వదిలి పని చేయండి - ఎమ్మెల్యే డాక్టర్ పాశిం**

**గూడూరు, మేజర్‌న్యూస్:** పేద ప్రజల సమస్యలు పరిష్కరించడంలో వివక్ష లేకుండా ప్రతి ఒక్కరి సమస్య పరిష్కరించేందుకు సానుకూలంగా పని చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పేద కుంటుంబం నుంచి వచ్చిన వ్యక్తినేనని పేదల కష్టనష్టాలు తెలుసుకుని పని చేసేందుకు ముందుంటానని పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రం నుంచి కింది స్థాయి వరకు ఉన్న అధికార వ్యవస్థలోని ఉద్యోగులు ప్రజల కష్ట నష్టాలు గుర్తెరిగి పని చేస్తే ఇంత పెద్ద ఎత్తున ప్రజలు ఇక్కడకు వచ్చే అవకావం లేదన్నారు. గత ప్రభుత్వంలో వలె పేదల పట్ల నిర్లక్ష్యం తగదని అలా వ్యవహరిస్తే తమ దారి తాము చూసుకోవాలని ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ప్రతి చిన్న పనికి ఉన్నతాధికారులు, తమ వద్దకు వచ్చే విధంగా ఉండకూడదని తప్పని పరిస్థితుల్లో మాత్రమే లబ్దిదారులు తమ సమస్యల రిష్కారం కోసం ఇతర మార్గాల్లో ప్రయత్నాలు చేయాలన్నారు. చిన్న మద్య తరగతి ప్రజలు చిన్న చిన్న సమస్యలతో ఇంకా సతమతం అవుతున్నారంటే అధికార వ్యవస్థ ఎలా తయారైందో అర్థం చేసుకోవచ్చాన్నారు. అధికారులు గతంలో వ్యవహరించిన శైలికి భిన్నంగా పని చేసి మార్పు చూపాలని లేదంటే చర్యలు తప్పవన్నారు. గ్రామల్లో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉంటున్నాయని వాటి పరిష్కారానికి తహసిల్దార్ స్థాయిలో అక్కడే పరిష్కారం చూపే విధంగా ఉండాలన్నారు. ఆర్‌డిఓ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నూతన ఒరవడి తీసుకు వస్తామన్నారు. సాధ్యమైనంత వరకు గ్రామ స్థాయిలోనే పరిష్కారం చూపుతామని తెలిపారు. ఇతర సమస్యలను ఆయా శాఖల అధికారులు సిబ్బంది తగిన చర్యలుత ఈసుకుని పేద ప్రజల ఇక్కట్లు తీర్చాలన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

**- జిల్లా ఎస్పీ మణికంఠ ఛందోలు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పి వివిఎన్.మణికంఠ చందోలు ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్పిని, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆరిఫుల్లాని, దిశా డిఎస్పీ సుధాకర్ రెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ త్వరిత గతిన విచారణ జరిపి ఫిర్యాదు దారులకి న్యాయం చేయాలని సంభందిత అధికారులకు ఆదేశించారు.



ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

## ఘనంగా పోలీస్ ఫుడ్ కోర్ట్ ప్రారంభం

**- పోలీసులకు నాణ్యమైన భోజనం ఫుడ్ కోర్ట్ ముఖ్య ఉద్దేశం : జిల్లా ఎస్పీ**

తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్: పోలీసు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఎటువంటి లాభాపేక్ష లేకుం డా నాణ్యమైన భోజనం, అల్పాహారం అందించడమే ముఖ్య ఉద్దేశంగా ఫుడ్ కోర్టును ప్రారంభించామని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు తెలిపారు. పోలీస్ పరేడ్ మైదానం, జిల్లా సాయుధ దళం కార్యాలయం వద్ద పోలీస్ సిబ్బంది సంక్షేమమే పరమావధిగా భావించి సోమవారం ఫుడ్ కోర్టును ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉండి ఇంటికి వెళ్లి భోజనం చేయడానికి సమయం లేని సిబ్బంది సౌకర్యార్థంలో నాణ్యమైన భోజనం టిఫిన్ తక్కువ రేటులో అందుబాటులో ఉంచమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, కులశేఖర్ శాంతిభద్రతలు, విమల కుమారి నేర విభాగం, శ్రీనివాసరావు సాయుధ దళం, డిఎస్పీలు వేంకటాద్రి, ఎస్బి, రమణకుమార్ ట్రాఫిక్, నరసింగప్ప దిశా, రవీంద్రారెడ్డి, చిరంజీవి ఏఆర్, డిఎస్పి, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## 10న సఫాయి కర్మచారీ పర్యవేక్షణ కమిటీ సమావేశం

**- ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి రాజ్యలక్ష్మి**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ఈ నెల 10 వ తేదీ న బుధవారం మధ్యాహ్నం 3 గం.లకు కలెక్టరేట్ సమావేశ మందిరం, చిత్తూరు నందు సఫాయి కర్మ చారీ చట్టం అమలు పై జిల్లా సఫాయి కర్మచారీ నిఘా పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని, జిల్లా సఫాయి కర్మచారీ నిఘా పర్యవేక్షణ కమిటీ సభ్యులం దరూ హాజరు కావాలని జిల్లా ఎస్.సి. సంక్షేమ సాధికారత అధికారి జి.రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

# సేవకునిలా పనిచేస్తా

**- పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తల సేవలను అధిష్టానం గుర్తించుకుంటుంది**
**- తన గెలుపునకు కృషిచేసిన ప్రతి కార్యకర్తకు నా కృతజ్ఞతలు**
**- ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తా - ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద రావు**

**చిత్తూరు, తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక భూమిక పోషించడంతో పాటు, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజల శ్రేయస్సు కోసం తాను సేవకునిలా పనిచేస్తానని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు తెలిపారు. సోమవారం చిత్తూరు ఎంపి ప్రసాద్ రావు చిత్తూరు జిల్లాలోని కుప్పం, పలమనేరు, తవణం పల్లెలలో జరిగిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశాలలో పాల్గొన్నారు. టిడిపిని అధికారంలోకి తీసుకురావడంతో పాటు, తన గెలుపు కోసం కృషిచేసిన పార్టీ శ్రేణులందరినీ అభినందిస్తూనే, వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదే సమయంలో తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తల సేవలను టిడిపి అధిష్టానం గుర్తించుకుని, అందరికీ న్యాయం చేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నవ్యాంధ్ర పునఃర్నిర్మాణం కోసం పాటుపడుతున్న తమ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి తామంతా, అండగా నిలవాలని, చంద్రబాబు ఆశయాల కనుగుణంగా పనిచేయాలని దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలోని ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించడమే కాకుండా.. పేదరికం లేని సమాజ స్థాపన కోసం తాను పాటుపడుతున్నట్లు తెలిపారు. ఆ దిశగానే తాను ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ లేఖలు సమర్పించారని పేర్కొన్నారు. ముఖ్యంగా చిత్తూరు పార్లమెంట్లోని రైతన్నలను ఆదుకోవాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, జిల్లా కేంద్రంలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను స్థాపించాలని, టిట్కో ఇండ్లను నిర్మించి పేదలకు అందించాలని, చేనేతలకు చేయూతనివ్వాలని, చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి, అవకాశాను కల్పించాలనే ముఖ్య లక్ష్యంతో తాను పని చేస్తున్నట్లు దగ్గుమల్ల తెలిపారు. మాటల్లో చెప్పడం తనకు తెలియదని, చేతల్లో చేసి చూపుతానని ఆయన అన్నారు. కుప్పం, పలమనేరు, తవణం పల్లెల్లో పర్యటించిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ముందుగా తవణంపల్లెలో టిడిపి నాయకులు సునీల్ కుమార్, పీసీస్వామి (రిటైర్డ్ ఎస్పీ), దిలీప్ నాయుడు, వెంకటేష్ చౌదరి, సౌందర్ రాజు, మహిళ అధ్యక్షురాలు చిట్టెమ్మ తదితరులు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావుకి సాదర స్వాగతం పలికారు. అలాగే కుప్పా నికి చేరుకున్న ప్రసాద్ రావుకి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ నేతృత్వంలో కుప్పం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మునిర త్నం నాయుడు, మాజీ మార్కెట్ చైర్మన్ మున్సిపాలిటీ అధ్యక్షుడు రాజ్ కుమార్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా పలమ నేరులో ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి నేతృత్వంలో ఎంపీకి సాధర స్వాగతం లభించింది. పార్టీ నాయకులు ఎస్వి ఎం ఎస్ బాలాజీ, రేవూరి అమర్నాథరెడ్డి, ఆర్‌బిసి బలరాంశెట్టి, కార్యకర్తలు తమ ప్రియతమ నేత ప్రసాదరావుకి ఘన స్వాగతం పలికి, ఆయనపై తమకున్న అభిమానాన్ని చాటు కున్నారు.



**కుప్పంలో వినతిపత్రాలు స్వీకరించిన ఎంపీ :** కుప్పం టిడిపి కార్యాలయంలో ప్రజలు ఎంపీ దగ్గుమళ్లకు వినతి పత్రాలు సమర్పించి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలతో మమేకమైన ఎంపీ దగ్గుమల్ల ప్రజల విన్నపాలను ఆలకించి, వారు అందించిన వినతులను స్వీకరించారు. ప్రతి పేదవాడికి న్యాయం చేసే దిశగా తాను పనిచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.



ప్రజా ఫిర్యాదులు స్వీకరిస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

**- కమిషనర్ డా. జె అరుణ**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అందే ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ డా. జె అరుణ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతుల స్వీకరించారు. ప్రజల నుంచి అందిన వినుతులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందే వినతుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వేగంగా క్షేత్ర పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ రామకృష్ణుడు, ఎంఈ గోమతి, ఎంహెచ్వో డా. అనిల్‌కుమార్‌నాయక్, విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పిర్యాధులన్నింటినీ పరిష్కరిసాం : కమిషనర్



**తిరుపతి నగరపాలక సంస్థ, మేజర్‌న్యూస్:** లితిరుపతి నగరంలో నెలకొన్న సమస్యలను, ప్రజల నుండి వస్తున్న అన్ని పిర్యాధులను పరిశీలించి పరిష్కరిస్తామని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం మీ కోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కమిషనర్ అదితి సింగ్ ప్రజల నుండి పిర్యాధులను, వినతులను స్వీకరించారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ వినతిపత్రం ఇస్తూ తిరుపతిలోని 50 డివిజన్లలో వున్న సమస్యలను, అదేవిధంగా శెట్టిపల్లె సమస్యలను పరిష్కరించాలని కోరడంతో కమిషనర్ స్పందిస్తూ పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన పిర్యాధులను, వినతులను కమిషనర్ స్వీకరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అధికారులతో చర్చించి, సమస్యలను పరిశీలించి త్వరగా ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇవ్వడం జరిగింది. ముఖ్యమైన ఫిర్యాదుల్లో ఎమ్మార్ పల్లి మునిసిపల్ పార్క్ వద్ద నాలుగు వీధి లైట్లు వెలగడం లేదని, ఉప్పరపాళెం హరిజనవాడ నందు తెలుగు గంగ లైన్ వేసినారని, కాని మెయిన్ లైన్ కి కనెక్షన్ ఇవ్వలేదని, అదేవిధంగా యుడిఎస్ లైన్ ఏర్పాటు చేయాలని, సుందరయ్య నగర్, సప్తగిరి నగర్, మధురా నగర్ ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వ వుందని, ఇందిరా ప్రియదర్శిని మార్కెట్ పేరిట నగరమంతా వసూళ్ళు ఆపాలని, మహిళా యూనివర్సిటీ ముందర పుట్ పాత్ లు ఆక్రమణకు గురవుతున్నాయని, అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజి సమస్యలు పరిష్కరించాలనే పిర్యాధులపై కమిషనర్ అదితిసింగ్ ఐఏఎస్ స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, కె.ఎల్.వర్మ, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అడిషనల్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, మేనేజర్ చిట్టిబాబు, డిఈలు, సూపర్డెంట్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## తొలగిన అడ్డంకులు ఆసుపత్రికి రహదారి

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో నిత్యం వాహనాల రద్దీగా ఉండే మార్గాల్లో చర్చి వీధి ప్రధానమైనది. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వెళ్లే మార్గమూ ఇదే కావడంతో ట్రాఫిక్ రద్దీ కారణంగా రోగులు ఇబ్బంది పడేవారు. ఇదే సమయంలో దుకాణ దారులు ముందుకు రావడం, ఫుట్ పాత్‌పై అడ్డంకులు, ఆక్రమణల కారణంగా వాహనాల రాకపోకలు మరింత ఇబ్బందికరంగా తయారైంది. ఇటీవల చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వెళ్లే చర్చి వీధిలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్, ట్రాఫిక్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వారి సూచనలతో నగర కమిషనర్ డా. జె అరుణ, ట్రాఫిక్ సిఐ నిత్యబాబు పర్యవేక్షణలో చర్చి వీధి, బజారు వీధి, పండ్ల మార్కెట్ వీధుల్లో అడ్డంకులు, ఆక్రమణలు తొలగించారు. ఫుట్ పాత్ లను క్లియర్ చేశారు. వాహనాల పార్కింగ్ ప్రక్రియను క్రమబద్ధీకరించారు. దీంతో ప్రస్తుతం చర్చి వీధి, పండ్ల మార్కెట్‌లో వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు మార్గం సుగమం అయింది. చర్చి వీధిలో వాహనాలు, అంబులెన్సులు ఆసుపత్రికి వెళ్లడానికి అనువుగా మారింది. ట్రాఫిక్ ఇబ్బందులు తొలగడంతో ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు.



ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే ప్రధాన రహదారి చర్చి వీధిలో అడ్డంకులను తొలగించి, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించిన సీఐ నిత్య బాబు

## అనధికార వాటర్ ప్లాంట్లకు నోటీసులు జారీ : కమిషనర్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో అనధికారికంగా ఉన్న వాటర్ ప్లాంట్ కు నగర పాలక సంస్థ అధికారులు నోటీసులు జారీ చేశారు. నగర కమిషన్ డా. జె అరుణ ఆదేశాలతో నగరపాలక పరిధిలో అన్ని వార్డుల్లోని నీటి శుద్ధి కేంద్రాలను నగరపాలక అధికారులు తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ నుంచి ఐఎస్ఐ వాటర్ టెస్టింగ్ సర్టిఫికేట్, ట్రేడ్ లైసెన్స్, వాటర్ ప్లాంట్ బిల్డింగ్ అప్రూవల్ లేని వాటర్ ప్లాంట్లను గుర్తించి నోటీసులను జారీ చేశారు. అనధికార వాటర్ ప్లాంట్లన్నీ నోటీసులు అందిన సత్వరం మూసివేయాలని కమీషనర్ ఆదేశించారు. లేనిపక్షంలో కార్పొరేషన్ యాక్ట్ 1955 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ నోటీసులో హెచ్చరించారు.



## మరపురాని.. మహానేతకు నివాళులు

**-వైసీపీ నేతలతో కలసి కేక్ కట్ చేసిన మోహిత్ రెడ్డి**



**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి, మరపురాని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలను చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. తిరుపతి రూరల్ మండలం పద్మావతీ పురం పంచాయతీలో వైసీపీ నేతలు చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అలాగే రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలకు తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. తిరుపతి రూరల్, రామచంద్రాపురం, చంద్రగిరి, పాకాల మడలాల్లో జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. లింగేశ్వర నగర్‌లో వైఎస్ఆర్ అభిమానులు నిరుపేదలకు అన్నదానం చేసి తన అభిమానాన్ని చాటుకోగా మోహిత్‌రెడ్డి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందుగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో మమేకమై మహానేతకు నివాళులు అర్పించారు. నిరుపేదలకు మంచి చేసి జనం గుండెల్లో దేవుడుగా నిలిచిన మహానేతను ఏ ఒక్కరూ మరచిపోరని, ఆయన చల్లని దీవెనలు వైఎస్ జగన్మోహన్ రెడ్డితో పాటు పార్టీ నేతలు, కార్యకర్తలు అందరికీ ఉంటాయన్నారు. ఒక పండుగ వాతావరణంలో జరుగుతున్న వైఎస్ఆర్ జన్మదిన వేడుకలకు మోహిత్ రెడ్డి రాకతో అన్ని ప్రాంతాల్లో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా నేత వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమానికి నిరంతరం కృషిచేసి సూపరి పరిపాలితుడుగా మరపురాని మహానేతగా డాక్టర్ వైఎస్ఆర్ ప్రజలకు గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్ కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ 75 జయంతి వేడుకలు ఎస్వి యూనివర్సిటీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఎస్ వి మెడికల్ కాలేజ్ వద్ద మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలతో ఘన నివాళులు అర్పించి 250 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వైయస్సార్ ప్రజల కోసం కృషి చేసిన సేవలను గుర్తు చేసుకుని మాట్లాడారు. మహానేత వైయస్సార్ ప్రజా సంక్షేమ పాలన చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శివ ,రూకేష్, ముని, నరేష్, సుకుమార్, సుధీర్ ,మహేష్, వెంగయ్య మధు ,దినేష్, చరణ్ పాల్గొన్నారు.



## బాధ్యతులు చేపట్టిన బోయకొండ గంగమ్మ దేవస్థానం ఈవో



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయ కొండ గంగమ్మ దేవస్థానం ఈవోగా ఏకాంబరం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన్ను దేవస్థానం వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, మంత్రోచ్చారణ చేసి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దీవించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం అమ్మవారి ని దర్శించుకుని, భక్తుల సమాచారం తెలుసుకున్నారు.

## వాహనదారులు హెల్మెట్ ధరించండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్టాండ్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా హెల్మెట్ ధరించడం వల్ల జరిగే ప్రయోజనాలు హెల్మెట్ ధరించకపోతే ఎటువంటి ప్రమాదాలు చేకూరతాయో న్యాయవాది రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లాయర్ రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి ప్రాణాపాయానికి దూరంగా ఉండాలని, వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వలన ప్రమాదం సంభవించినప్పుడు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వస్తుందని హెల్మెట్ ధరిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చని విధిగా హెల్మెట్ ధరించాలని వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని అప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గడంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది అరుణ్, షాకిర్ అలీ, డాక్టర్ ఏడుకొండలు, ఎస్సై గోవింద్, యామిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆశయ సాధనకు కృషి చేద్దాం - మున్సిపల్ చైర్మన్



**కుప్పం, మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ ఆశయ సాధనకు వైసీపీ శ్రేణులు కలిసికట్టుగా కృషి చేయాలని వైసీపీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు. కుప్పం ఇంచార్జ్, జిల్లా ఎమ్మెల్సీ భరత్, మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, కుప్పం మున్సిపల్ చైర్మన్ డా..సుధీర్ సమక్షంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైయస్సార్ విగ్రహానికి వైసీపీ శ్రేణులు పూలమాలలు వేసి జోహార్లు ఘటించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా వైయస్సార్ పనిచేశారని అదే బాటలో జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగారని రానున్న కాలంలో వైఎస్ఆర్ ఆశయ సాధన లక్ష్యంగా తమ అంతా కలిసికట్టుగా పనిచేస్తామని వైసిపి నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరపురాని మహానేతకు జయంతి వేడుకలు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి, మరపురాని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలను మండలంలోని నేన్నూరు గ్రామంలో వైకాపా నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. వైసీపీ నేతలు చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

**జయంతి వేడుకల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి :** మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలకు తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. రామచంద్రాపురం, మడలంలో జరిగిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడుచంద్ర శేఖర్ రెడ్డి, యం పి పి ఎ వి బ్రహ్మానందరెడ్డి , మాజీ తిరుపతి మార్కెట్ యాడ్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ సింగల్ విండో ఛైర్మన్ సిద్దముని రెడ్డి, ఓబుల్ రెడ్డి ,వేణునాదరెడ్డి, నెత్తకుప్పం డివిజనల్ అధ్యక్షులు వెంకట రెడ్డి, శశి కుమార్ రాయల్, మురళి, గోపినాద నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిన్ను మరువం రాజన్న : కిలివేటి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డిని నిన్ను మరువం రాజన్న అంటూ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. పెళ్ళకూరులో దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని చిల్లకూరు గ్రామానికి చెందిన మాజీ ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో 75వ వైయస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి నన్నం ప్రిస్కిల్లా, మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం, వైస్ ఎంపీపీ బెల్లపు వెంకట రాఘవరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ కరణం రఘు నాయుడు, నాయకులు లింగం నాయుడు,పివి రమణారెడ్డి, చిల్లకూరు సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి, అనకవోలు సర్పంచ్ అర్ధమాల చెంచు రామయ్య, మండల వైస్సార్సీపీ ఎస్.సి.సె.ఎల్ అధ్యక్షులు చుట్టు గురవయ్య,బండి బాలు, సాగి జితేంద్ర, అట్ల కిష్టయ్య, అట్ల గోపాల్, ఎల్లు మోహన్, కన్నలి బాలాజీ, శ్రీపురం మునిరాజా, తుమ్మల కోటి పాల్గొన్నారు.

# భూసేకరణ చేశారు... పరిహారం ఇప్పించండి

**- పంట రుణాలు ఆగాయి - సిబిఐసి బాధితుల మొర**



**గూడూరు, మేజర్‌న్యూస్:** పారిశ్రామికీకరణలో భాగంగా తీరప్రాంత గ్రామాల్లో సేకరించిన భూమికి పరిహారం ఇవ్వడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని భాదిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా విజ్ఞప్తి వేదికలో సిబిఐసి (చెన్నై బెంగళూరు. ఇండస్ట్రియల్ కారిడార్) బాధిత రైతులు ఎంఎల్ఏ పాశిం సునీల్‌కుమార్ ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. డివిజన్ పరిధిలోని చిల్లకూరు, కోట మండలాల పరిధిలో సిబిఐసికి భూములు సేకరించినట్లు పేర్కొన్నారు. పది సంవత్సరాల క్రితం ఈ భూములను సిబిఐసికి సేకరించినట్లు పేర్కొన్నారు. రైతుల నుంచి అసైన్‌మెంట్, సిజెఎఫ్ఎస్, డికెటి తదితర అన్ని రకాల భూములు 956.5 ఎకరాలు సేకరించారన్నారు. ఈ భూముల సర్వేతోపాటు భూ సేకరణ ప్రకటన, ప్రజా భిప్రాయ సేకరణ అన్నీ పూర్తి చేశారని పేర్కొన్నారు. అయితే అప్పట్లో ఈ భూములకు పరిహారం విషయంలో ప్రభుత్వ భూములు పొందిన రైతులకు 15 లక్షల రూపాయల పరిహారం నిర్ణయించినా పట్టా భూముల రైతులకు అధికారులకు మధ్య స్పష్టత రాక పోవడంతో అలాగే నిలిచి పోయిందన్నారు. అప్పటి నుంచి ఈ భూముల వ్యవహారం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే బాధిత రైతులు వారి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. 2018 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఈ భూముల పరిహారం రైతులకు చెల్లించ కుండానే ఈ భూములను ఎపిఐఐసికి బదలియిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్న తర్వాత కూడ రికార్డులు ఆధునీకరన కాకపోవడంతో రైతులకుఅన్ని విధాలుగా పంట రుణాలు, ఇతర బ్యాంకుల్లో రుణ సౌకర్యాలు పొందగలుగుతున్నట్లు తెలిపారు. అయితే గత ప్రభుత హయాంలో చేసిన రీ-సర్వే సమయంలో రాకార్డులు ఆధునీకరిస్తూ భూమి హక్కులు నిర్ణయించే సమయంలో ఎపిఐఐసి హక్కుదారుగా చూపడంతో రైతులు భగ్గు మంటున్నారు. తమకు పరిహారం చెల్లించకుండానే ఏ విధంగా ఎపిఐఐసి ని హక్కుదారుగా పేర్కొంటారని నిలదీశారు. భూముల ఆధునీకరించే సమయంలో కంప్యూటర్‌లో అన్ని చోట్ల ఎపిఐఐసి అని వస్తుండడంతో ఆర్థిక లావాదేవీలు ప్రభుత్వం అందించే రైతు భరోసా, పిఎం కిసాన్ పథకాలు అందుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎంఎల్ఏ పాశిం సునీల్‌కుమార్ ఆర్డీఓను వివరణ కోరగా దీనిపై రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. భూసేకణ చేసిన భూములకు పరిహారం అందించడంలో జరిగిన జాప్యంపైతగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## పీజీ విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్స్ ప్రారంభం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం పీజీ విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన బ్రిడ్జ్ కోర్సును చెలికాని అన్నారావు సభాభవనంలో సోమవారం వైస్-చాన్సలర్ ప్రొ.జి.యస్. కృష్ణ మూర్తి, అకాడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత శుక్ల, బ్రిడ్జి కోర్స్ కోఆర్డినేటర్ ప్రొ.సిరంగనాథన్, అడిషనల్ కోఆర్డినేటర్ డా.యశస్వి ఘనంగా ప్రారంభించారు. విసి ప్రొ.కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా నూతనంగా ప్రవేశించిన విద్యార్థులకు 15 పైగా శాస్త్రాలు వాటిలోని ముఖ్య అంశాలు ప్రాథమిక పరిచయంగా ఈ బ్రిడ్జ్ కోర్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్కృతంలో పరిచయం లేని పూర్వం విద్యార్థులు, నూతనంగా వచ్చిన విద్యార్థులుకు ఈ బ్రిడ్జి కోర్సు ద్వారా సంస్కృత భాష, సంస్కృత శాస్త్రాలు వాటికి సంబంధించిన జ్ఞానాన్ని సరళంగా సులభంగా తెలుసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. విద్యార్థులందరూ కూడా బాగా చదువుకుని ఈ విద్య అనే పర్వతాన్ని అధిరోహించాలని సూచించారు. అకాడమిక్ డీన్ ప్రొ.శుక్లా మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా చదువుపట్ల శ్రద్ధ కలిగి విశ్వవిద్యాలయం బోధించే శాస్త్రాలను చక్కగా చదువుకోవాలని తెలియజేశారు. భాషాకౌశలాలు ఏవైతే ఉన్నాయో వాటిని అందరూ కూడా బాగా నేర్చుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సి.రంగనాథన్ మాట్లాడుతూ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో శాస్త్ర అధ్యయన-అధ్యాపనంలో అగ్రగామిగా ఉండటంవల్లే ఎంతోమంది విద్యార్థులు ఇక్కడికి వచ్చి శాస్త్రాధ్యయనం చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని అడిషనల్ కోఆర్డినేటర్ డా.యశస్వి సభాసంచాలకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ప్రవేశించిన 100 మందికి పైగా విద్యార్థులు పాల్గొని పాఠ్యాంశాలను అధ్యయనం చేస్తున్నారు.

# ఉద్యోగ భద్రతతో పాటు... ప్రాణ రక్షణ కల్పించండి

**- చంద్రగిరిలో వైద్యులు నిరసన..**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న వైద్యులకు, కాంట్రాక్ట్ నర్సులకు సిబ్బందికి భద్రత కరువైందని చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అరుణ ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం వారికి ఉద్యోగ భద్రత ప్రాణ రక్షణ కల్పిం చాలని డిమాండ్ చేశారు.. ప్రభుత్వ రుయా ఆస్పత్రిలో ఆదివారం రాత్రి



కాంట్రాక్టు నర్సు పై మానసిక రోగి ఐవి స్టాండ్ తో దాడి చేసి గాయపరిచాడు ఇందుకు నిరసనగా సోమవారం తిరుపతి జిల్లా చంద్రగిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, నర్సులు విధులు బహిష్కరించి ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అరుణ , మాట్లాడారు ఈ మధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ప్రభుత్వ వైద్యుల పైన నర్సులపైనదాడులుపెరిగిపోతున్నాయని రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. రుయా ఆస్పత్రిలో కాంట్రాక్టు స్టాప్ నర్సు పై మానసిక రోగి దాడి చేసి తీవ్రంగా గాయపరచడం విచారకరమన్నారు. అదేవిధంగా ఉద్యోగ భద్రతతో పాటు ప్రాణ రక్షణ కూడా కల్పించాలని డిమాండ్ చేస్తారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నర్సులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వై.యస్. రాజశేఖర్‌రెడ్డి వజన్మదిన వేడుకలను మూడు రోజుల పాటు జరపాలని నిర్ణయించారు, శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కాంగ్రెస్ నాయకులు డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు ఆధ్వర్యంలో కార్యకర్తల సమక్షంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘణనివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2003లో వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి 2004లో సార్వత్రిక ఎన్నికలలో ఘన విజయం సాధించారు. ఆయన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్నటువంటి అంశాలను తూచా తప్పకుండా పేద బడుగు, బలహీన, దళిత, అన్ని కులాల వారికి ఎంతగానో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. ఇందిరా గాంధీ స్పూర్తితో సోనియా గాంధీ నాయకత్వంలో 2009లో రెండోసారి కూడా విజయం సాధించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. 2009 సెప్టెంబర్ నెలలో హెలికాప్టర్ ప్రమాదంలో మరణించడం జరిగింది. ఆయన 2004 అధికారానికి వచ్చిన తరువాత పోలవరం ప్రాజెక్టుకి 5,400 కోట్లను వెచ్చించారని తదుపరి వచ్చిన టిడిపి ప్రభుత్వం జగన్ ప్రభుత్వాలు అనుకున్నా రీతిలో పూర్తి చేయలేకపోయాయని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎం. వెంకట ముని, వీర రాఘవరెడ్డి, ఈర్ల. గోపి, శెట్టిపల్లి. శివయ్య, ఎస్. నాగూర్ అయ్యా, బత్తయ్య, నరసింహులు, సురేష్, వానమ్మ, బానమ్మ, మస్తానమ్మ, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా విజ్ఞప్తులపై ఎమ్మెల్యే సమీక్ష



**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రజా విజ్ఞప్తుల వేధికలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులపై ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ సమీక్ష నిర్వహించారు. సోమవారం ఉదయం ఆర్డీఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యలపై మ ధ్యాహ్నం ఆర్డీఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటా ్లడుతూ ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై ఆయా శాఖల అధికారులు త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. తాగునీరు, రహదారులు, కరెంట్ సమస్యలపై అధికారులు అంచనాలు తయారు చేసి ఇవ్వాలని వీటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కిరణ్‌కుమార్, తానంకి నానాజి, చాన్‌బబాష, గూడూరు పట్టణం, రూరల్, చిల్లకూరు మండలాలకు చెందిన అన్ని శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ 75వ జయంతి



**గూడూరు, మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంతి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బనికీసాహెబ్ పేటలోని వైఎస్సార్ విగ్రహం వద్ద ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి సేవలు మరువ లేనివన్నారు. ప్రతి పేద గుండెలో గుడి కట్టుకున్న నాయకుడు రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ వేడుకల్లో సిఇసి సబ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, చేవూరు విజయ్‌మోహన్‌రెడ్డి, మహేంద్రరెడ్డి, పట్టణ అధ్యక్షులు బొమిడి శ్రీనివాసులు, గూడూరు మండల అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి, చిల్లకూరు మండల అధ్యక్షు లు యద్దల మధుసూదన్‌రెడ్డి, ఓడూరు బాకృష్ణారెడ్డి, మాజి ఎంపిపి దువ్వూరు మధుసూ దన్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి వసతి కోసం వినతి



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా, మౌలిక వసతుల కల్పన అస్తవ్యస్తంగా ఉందని పలు ప్రాంతాల్లో ప్రజలకు మంచినీటి బదులు ఉప్పు నీరు సరఫరా చేస్తున్నారని ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు తెలియచేశారు. సోమవారం ప్రజా విజ్ఞప్తుల వేదికలో గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు తెలియచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొని ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులతో కలసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్ గ్రామాల్లో త్రాగునీటి సరఫరా, అలాగే మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని మల్లాం గ్రామస్తులు తెలిపిన సమస్యను వెంటనే పరిష్కరించాలని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ ను ఆదేశించారు.

## డీఎస్సీ గ్రూప్-2 ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రభుత్వం ఉచితంగా శిక్షణ ఇవ్వాలి

**గంగవరం, మేజర్‌న్యూస్:** డీఎస్సీ గ్రూప్-2 ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రభుత్వం ఉచితంగా శిక్షణ ఇవ్వాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నూరు ఈశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే టెట్ డీఎస్సీ, ఎస్సై కానిస్టేబుల్ గ్రూప్-2 ఉద్యోగాలకు ప్రిఫర్ అయ్యే అభ్యర్థులకు ఉచితంగా ఎస్సీ బీసీ ఎస్టి మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా కోచింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి రెవెన్యూ డివిజన్లో ఒక కోచింగ్ సెంటర్‌ను ప్రభుత్వం నిర్వహిం చాలని కోరారు. లేనిపక్షంలో 12 వేల నుండి 20వేల వరకు నిరుద్యోగుల నుండి ప్రవేట్ కోచింగ్ సెంటర్లు ఫీజులు వసూలు చేస్తూ కనీస వసతులు కూడా కల్పించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఉచితంగా కోచింగ్ ఇస్తే లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉపయోగపడుతుందన్నారు.

## అంగన్వాడీ సమస్యలపై ఎంపీ, ఎమ్మెల్యేకు వినతి



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు, మినీ వర్కర్లు చేస్తున్న సేవలను గుర్తించి వారి సమస్యలను పుష్కరించాలని కోరుతూ ఫోరం ఫర్ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్, మరియు మినీ వర్కర్స్, ఏపీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సరస్వతి ఆధ్వర్యంలో పలమనేరు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ , మినీ వర్కర్స్ సంయుక్తంగా సోమవారం చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గమళ్ళ ప్రసాద్ ,స్థానిక ఎమ్మెల్యే, అమర్నాథ్ రెడ్డి కి డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలను యూనియన్ నాయకులు శాలువతో సన్మానించారు. ఈ విషయమై ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించి అంగన్వాడి సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి అంగన్వాడీల సమస్యలను పరిష్కరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గంగులమ్మ, చిలకమ్మ, భాగ్యలక్ష్మి, సరస్వతి, రెడ్డమ్మ, నాగరత్న, మంగమ్మ, భారతి, నిర్మల, జానకి, పరిమళ శుభావతి, లావణ్య, వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు

**- నివాళులర్పించిన వైకాపా జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి**



**వెంకటగిరి మేజర్ న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన దిశగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు కృషి చేద్దామని వైఎస్ఆర్సిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. వెంకటగిరిలోని నేదరుమల్లి నివాసంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత దివంగత సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల ను స్వయంగా తెలుసుకునే దిశగా పాదయాత్ర దేశంలోనే తొలిసారిగా శ్రీకారం చుట్టి ప్రజా రంజక పాలన సాగించారని కొనియాడారు. దివంగత సీఎం వైయస్సార్ చూపిన బాటలో పయనిస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. వైయస్సార్ సేవలను కొనియాడిన నేతలు. సీనియర్ న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి వంటి నేత ను ఇక చూడలేమన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సేతు రాశి బాలయ్య మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ఎందరికో ప్రాణ ప్రాణం చేసిన వైయస్సార్ చిరస్మరణీయుడని తెలిపారు. మాజీ కౌన్సిలర్ హరి కృష్ణ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన దేశంలోనే ఆదర్శనీయమైందని ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మరియు అభిమానులు పాల్గున్నారు.

## మరుపురాని, మరణం లేని మహానేత వైఎస్సార్ : మాజీ ఎమ్మెల్యే కిలివేటి



నాయుడుపేట మేజర్‌న్యూస్: పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల వైఎస్ఆర్ విగ్రహం వద్ద దివంగత ముఖ్యమంత్రి డా.వై.యస్. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సంబరాలు సూళ్లూరుపేట నియోజక వర్గం మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని మహానేత విగ్రహానికి పూలమాల వేసి, నివాళూర్పించిన అనంతరం కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరుగులు పట్టించిన ఘనత మహానేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి దే అని తెలిపారు. రైతులకు ఉచిత కరెంటు అందించిన రైతు బాంధవుడు రాజశేఖర్ రెడ్డి అని, పేద పిల్లలకు ఫీజు రీయంబర్స్మెంట్ అందించి కార్పోరేట్ విద్యను అందించిన మహనీయుడు రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ధనవంతులతో సమానంగా కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదవాడికి అందించారు. రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చెయ్యని విధంగా సామాజిక, ఆరోగ్య భద్రత కల్పించారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి గురించి ఆలోచన చేసిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి బ్రతికుంటే ఆంధ్ర రాష్ట్రం విడపోయి ఉండేది కాదు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేది. మరపురాని వ్యక్తి, మరణం లేనటువంటి మహానేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా, ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎన్డిసిసి బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, వైఎస్సార్సీపీ మాజీ అధ్యక్షుడు తమ్మిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి మొదలగు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగరాదు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు బహింగ ప్రదేశాలు మద్యం తాగరాదని ఆదేశాలు జారీ చేయడంతో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూచనల మేరకు, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం ఎస్పివి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో బపిరంగ ప్రదేశాల్లో మద్యం తాగరాదని సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ విజయభాస్కర్ హాజరై మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గతంలో ఎస్పి వి ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల గ్రౌండ్ అపరిశుభ్రంగా ఉంటే వాటిని శుభ్ర పరచమని పది రోజుల క్రితం ఈ గ్రౌండ్ లో వాకర్స్ తిరిగడానికి ఇబ్బందిగా ఉంటే జెసిపితో ఈ గ్రౌండ్ మరో మారు శుభ్రపరచామని ప్రస్తుతం ఈ గ్రౌండ్ లో రాత్రి సమయంలో బహిరంగ మద్యం సేవించడం ఎక్కువగా ఉండడంతో బహిరంగ ప్రదేశాలు మద్యం సేవించకూడదని సూచిక బోర్డులను నేడు తాము టూ టౌన్ సిఐ సమక్షంలో ఈ గ్రౌండ్ నందు ఏర్పాటు చేశామని తెలియజేశారు. టూ టౌన్ ఎస్ఐ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలను మద్యం సేవించకూడదని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో గతంలో శ్రీకాళహస్తులు కొన్ని ప్రాంతాలు బహిరంగ మద్యం సేవిస్తున్న ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలను శుభ్రపరిచి ప్రస్తుతం ఎక్కడ బహిరంగ మద్యం సేవించకుండా తమ పోలీసులు రాత్రి సమయంలో గస్తీ కాస్తున్నారని అయితే నేడు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ డిగ్రీ కళాశాల గ్రౌండ్ నందు బహిరంగ మద్యం నిషేధం సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం సంతోషదగ్గ విషయమని, ఈ సూచిక బోర్డులను ఏర్పాటు చేసిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ కార్య నిర్వహణ కార్యదర్శి షాకీర్ అలీ, న్యాయవాది రాజేశ్వరరావు, డాక్టర్ ఏడుకొండలు, సుబ్రహ్మణ్యం.శేఖర్ నాయుడు హేమకుమార్, శ్రీకాళహస్తి పురపాలక సంఘం సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, యామిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## డయేరియారహిత గ్రామంగా మారుద్దాం

**పెనుమూరు, మేజర్ న్యూస్:** డయేరియాతోపాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీవో కోవి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం డయేరియా నివారణ-2024 కింద జూలై -2024 నుండి ఆగస్టు - 2024 వరకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ ప్రణాళిక వివరాలు దాని అమలు కోసం వివిధ శాఖల సిబ్బంది చేపట్టవలసిన చర్యలపై సర్పంచ్‌లు స్థానిక విస్తరణాధికారులు ఏఈ ఆర్డబ్లుఎస్ పంచాయితీ కార్యదర్శులు ఎఎన్ఎమ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సిహెచ్ఓలుకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. అందులో భాగంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రతి పంచాయతీలోని ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయించడం చేసిన చేయవలసిన తేదీలను నమోదు చేయడం బ్లీచింగ్ పౌడర్ గ్యాస్ క్లోరినేషన్ ద్వారా ప్రతి ఫిల్లింగ్ కు క్లోరినేషన్ చేయాలన్నారు. అవశేషాలను పరీక్షించాలన్నారు. గ్రామంలో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలన్నారు. డయేరియా ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలినప్పుడు సంబంధిత వైద్య ఆరోగ్య సిబ్బంది తగినచర్యలు చేపట్టి డయేరియారహిత గ్రామంగా మార్చేందుకు దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ పిఆర్ ఆర్డి మహేశ్వరరావు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్ గ్రామాల సర్పంచులు గ్రామపంచాయతీ కార్యదర్శులు సచివాలయ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రతను మరింత పెంచండి

### టీటీడీ ఈఓకి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం విజ్ఞప్తి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత వైసిపి ఐదేళ్ల పాలనలో తిరుమల పవిత్రతను భ్రష్టు పట్టించి సర్వనాశనం చేశారని, పాపవిత్రాన్ని పారదోలి తిరుమల పవిత్రతను మరింత పెంచేందుకు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం విజ్ఞప్తి చేశారు. ఇటీవల టిటిడి బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావును సోమవారం ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందజేశారు. ఈ సందర్భంగా కోడూరు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తిరుమల ప్రక్షాళన మొదటి ప్రాధాన్యత ఇచ్చారని, గత ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన అక్రమాలు దారుణాలు ఏ విధంగా చేశారో ఈఓకి వివరించారు. తిరుమలలో స్థానికులకు, నిర్వాసితులకు ముందుగా న్యాయం చేసి గత ఐదు సంవత్సరాలలో వారి డిమాండ్లను నెరవేర్చే క్రమంలో రకరకాల అవకతవకలు జరిగాయన్నారు. జరిగిన అవినీతిలో అధికారులు అందరూ వైసీపీ నాయకులు చేతివాటం ప్రదర్శించి తిరుమల పవిత్రతను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమలకు పూర్వవైభం తీసుకుని వచ్చి ఆధ్యాత్మికతను మరింత పెంపొందించి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ని బలోపేతం చేసి ఎస్వీబీసీ ఛానల్‌ని కూడా ప్రక్షాళన చేయాలని కోరారు. చంద్రబాబు మొదలు పెట్టిన ప్రాణదాన స్కీంను పున: ప్రారం భించాలన్నారు. గతంలో సామాన్య భక్తులకు ఏ విధంగా శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తున్నారో అదేవిధంగా కాలినడకన వచ్చే భక్తులకు పుష్కరిస్తానమాచరించి స్వామివారి దర్శనం చేసుకుని అన్న ప్రసాదాల స్వీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మితి మీరిన తట్టలు లైసెన్సులను స్థానికేతరులను కంట్రోల్ చేసి వాటిల్లో దళారీ వ్యవస్థను నిర్మూలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రమోద్ కుమార్, రఫీ హిందు స్తానీ, మధురవాణి విద్యాసంస్థల చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, మధు బాబు, కాజా చంద్రారెడ్డి, ముని కుమార్, మురళి, సతీష్ పాల్గొన్నారు.

# పోలీసుల ప్రజా పరిష్కార వేదికకు 73 ఫిర్యాదులు : ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ వి.విష్ణువర్ధన్ రాజు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వద్ద నుంచి జిల్లా ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 73 ఫిర్యాదులు అందాయని, వాటిని సంబంధిత అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కారం చూపాలని ఆదేశాలు వచ్చామన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఆ ఫిర్యాదులను మీకోసం – ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులు గానే పరిగణించి సకాలంలో సత్వరన్యాయం చేయడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, కులశేఖర్ శాంతిభద్రత లు, విమల కుమారి నేర విభాగం, వెంకటాద్రి డీఎస్పీ ఎస్‌బిలు ఫిర్యాదు దారులు పాల్గొన్నారు.



## ఘనంగా వారాహి అమ్మవారి
# నవరాత్రులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుచానూరు సమీపంలోని ఆది వారాహి మాతా ఆలయంలో వారాహి నవరాత్రులు ఘనంగా జరుగు తున్నాయి. ఆలయ వ్యవస్థాపకులు మహారుద్ర స్వామి ఆధ్వర్యంలో ఈ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు పాటు ఈ ఉత్సవాలు జరుగుతాయని, ప్రతి రోజూ అమ్మవారు ఒక్కో రూపంలో దర్శనమిస్తారని స్వామి తెలిపారు. అలాగే ప్రతిరోజు సాయంత్రం ఆరున్నర గంటల నుండి వారాహి అమ్మవారికి విశేష ద్రవ్యములతో అభిషేకము, మహిళా మణులచే కుంకుమ అర్చన జరుగుతాయన్నారు. కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృపా కటాక్షములు ఆశీస్సులు పొందాలని ఆలయ వ్యవస్థాపకులు మహారుద్ర స్వామి తెలిపారు. సోమవారం జరిగిన పూజా కార్యక్రమాల్లో పెద్ద సఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# విద్య ఒక్కటే ఆర్థిక అసమానతలను తొలగిస్తుంది

### ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ప్రభుత్వ బాలల పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్టూడెంట్ కిట్‌ను అందజేసిన టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్య ఒక్కటే ఆర్థిక అసమానతలను తొలగిస్తున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసారంటే దానికి ఆయన చదివిన చదివే కారణమన్నారు. నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారంటే దానికి కారణం ఆయన చదివిన చదివే అన్నారు. పాఠశాలల అభి వృద్ధిని చేయడం నాకు చాలా ఇష్టం. 2014లోనే జెడ్పి పాఠశాలలను నాడు-నేడు కింద అభి వృద్ధి చేసామన్నారు. విద్యార్థి దశలో విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సమస్యలు పరిష్క రిస్తారని విద్యార్థి హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, డాక్టర్ వెంకటేష్, కౌన్సి లర్లు జుమ్ దాము, సోముశేఖర్, జాకీర్, కస్తూరివేలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సహకారంతో విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా

### రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి సంఘం కార్యవర్గ సమావేశం స్థానిక ఎల్ఐసి రోడ్ లోని ఆఫీసర్స్ క్లబ్ లో సోమవారం నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి సంఘం అధ్యక్షుడు పీపీఎస్ఎస్ఎన్‌పీ.శాస్త్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎల్.లక్ష్మీనారాయణ కోశాధికారి పి నాగరాజు అసోసియేట్ ప్రెసిడెంట్లు ఆర్ రామ్మూర్తి, కెవిస్ హనుమంతరావు, గురురాజారావు రావు, జేమ్స్ టి జయ రామ నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, కార్యవర్గ సభ్యులు , తిరుపతి జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేఆర్ శంకర్, కార్యదర్శి టి సిద్దయ్య, తిరుపతి నగర శాఖ కార్యదర్శి , వెంకటేశం శెట్టి కోశాధికారి మునికృష్ణ జాయింట్ సెక్రటరీలు గోపాల్, రమణప్ప,టి. రమణ ,జయలక్ష్మి నవనీతమ్మ పలువురు జిల్లాలోని విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు .రాష్ట్ర అధ్యక్షులు పి ఎస్ ఎస్ ఎన్ పి. శాస్త్రి మాట్లాడుతూ నూతన ప్రభుత్వ సహకారంతో విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. రావలసిన బకాయిల విషయంలో సంఘం పోరాడుతుందన్నారు. ప్రభుత్వానికి తెలియ చేయవలసిన డిమాండ్ల గురించి సమావేశంలో చర్చించారు. ఇప్పటివరకు బకాయిలు ఉన్న డి ఆర్ లు మొత్తం చెల్లించేలాగా, పన్నెండవ పిఆర్సి అమలు కావడానికి ఆలస్యమయ్యే అవకాశం ఉన్నందున ఐ.ఆర్. ఇంటీరియం రిలీఫ్ ప్రకటించాలని కోరడం జరుగుతుందన్నారు. 11వ పిఆర్సిలో తగ్గించిన అడిషనల్ క్వాంటం తిరిగి పాత పద్ధతిలో 70 సంవత్సరాలు పూర్తయిన పెర్షనర్లకు 10% 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి 15% అడిషనల్ క్వాంటం కోరడం జరుగుతుందన్నారు. డెత్ రిలీఫ్ పాత పద్ధతి ప్రకారం ఒక నెల పెన్షన్ ఇవ్వాలని కోరడం జరుగుతుందని ప్రస్తుతం గత ప్రభుత్వం 25 వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నదన్నారు. ఈ హెచ్ సి కార్డుపై అన్ని వ్యాధులకు వైద్య సౌకర్యం పొందే లాగున , మెడికల్ క్లెయిములు రెండు లక్షల నుండి ఐదు లక్షల వరకు పెంచాలని కోరనున్నామ న్నారు. 1-4-2020 తరువాత రిటైర్ అయిన పెన్షనర్స్‌కు పదకొండవ పిఆర్సి లో రావలసిన లీవ్ ఎన్కాష్మెంట్ డిఫరెన్స్ బిల్లులు వెంటనే మంజూరు చేసి చెల్లించాలని కోరడం జరుగుతుందన్నారు.

రాష్ట్ర విభజన తర్వాత స్వంత భవనం లేనందున అమరావతిలో సొంత భవనం నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపున 300 చదరపు గజముల స్థలం సంఘ భవన నిర్మాణానికి ఇప్పించమని కోరడం జరుగుతుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయవలసి నదిగా ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి , సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వానికి కోరడం జరుగుతుందన్నారు.



సమావేశంలో రాష్ట్ర సంఘము జనరల్ సెక్రటరీ ఎల్.లక్ష్మీ నారాయణ, కోశాధికారి నాగరాజు, అసోసియేట్ ప్రెసిడెంట్లు పలువురు ప్రసంగించారు. సమావేశం అనంతరం తిరుపతి జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం కె.ఆర్. శంకర్, కోశాధికారి టి. సిద్దయ్య తిరుపతి నగర శాఖ కార్యదర్శి సి.వెంకటేశం శెట్టి,టి. గోపాల్, పలువురు కార్యవర్గ సభ్యులు రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులను కార్య దర్శులను కార్యవర్గ సభ్యులను శాలువా పుష్ప గుచ్ఛాలతో సన్మానించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## కుప్పంలో పర్యటించిన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలో పలు ప్రాంతాలను సోమవారం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధి కారులు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. సీఎం చంద్రబాబు ఇటీవల కుప్పంలో పర్యటించినప్పుడు కుప్పం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజక వర్గంగా అభివృద్ధి చేస్తామ ని హామీ ఇచ్చారు. త్వరలోనే కుప్పంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్, రాష్ట్ర కార్యదర్శి, గోపీనాథ్, ఆర్ ఆర్ రవి, జాకీర్, సోము శేఖర్, జుమ్ దాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ఆర్ 75వ జయంతి వేడుకలు

**ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే వెంకట్ గౌడ, జిల్లా పరిషత్ చైర్మన్**



**వి.కోట మేజర్ న్యూస్ :** వి.కోటలో దివంగత మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు రాష్ట్ర కార్యదర్శి పి.యన్ నాగరాజు ఆధ్వర్యంలో వి.కోట మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. వైకాపా అధ్యర్యంలో వి.కోట వైఎస్సార్ సర్కిల్ నందు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే యన్. వెంకటే గౌడ, జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పి.యన్ నాగరాజు మాట్లాడుతూ అపరభగీరతుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని అన్నారు. పేద ప్రజల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం పరితపించేవారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించి పేద ప్రజలకు సుపరిపాలన అందించిన మహానేత వై.యస్ ఆర్ అని కొని యాడారు. ప్రతి పేదవాడి గుండెల్లో రాజశేఖర్ రెడ్డి ఉన్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వై.యస్.ఆర్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని ఇది మంచి సాంప్రదాయం కాదు ప్రతి అధికారం శాశ్వతం కాదని తెలియజేశారు. ప్రతి ఒక్క కార్యకర్త ఆధైర్య పడకుండా ఉండండి మేము మీకు అండగా ఉంటామని వై.యస్.ఆర్ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. కేక్ కట్ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం పి.యన్. యన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో యం.పి.పి. యువరాజు, లక్ష్మారెడ్డి, తమిమ్ ఖాన్, సర్పంచుల అధ్యక్షుడు శ్రీనివాసులు, మండల సర్పంచులు, యం.పీటీసీలు,వార్డు మెంబర్లు, పంచాయతీ కన్వీనర్లు, ఎస్సీ బీసీ అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రజా సంక్షేమానికి ఆద్యుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి

08సిటిఆర్27



కార్వేటినగరం, మేజర్‌న్యూస్: ..ప్రజా సంక్షేమానికి ఆద్యుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఉన్న వైయస్సార్ 75వ జయంతి వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం, మతం, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాన్ని పేద ప్రజలకు అందించిన ఆదర్శనీయుడు వైయస్సార్ అని కొనియాడారు. ఇందులో భాగంగానే 108, ఆరోగ్యశ్రీ తదితర బృహత్ పథకాల అమలు జనరంజకంగా మారినట్టు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే రాజకీయాల్లో వైయస్సార్ చెరగని ముద్ర వేశారన్నారు. ఈ కోవలోనే వైయస్సార్ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైయస్సార్ బాటలోనే పయనించారన్నారు. తద్వారా గత ఐదేళ్ల కాలంలో సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అమలు చేయడం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరింది అన్నారు. అయితే అధికారం లేనంత మాత్రాన పార్టీ శ్రేణులు ఎవరు కూడా అధైర్య పడొద్దు అన్నారు. తిరిగి 2029లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి కూర్చోబెట్టడానికి పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల మధ్యలో తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు.అంతకు మునుపు పార్టీ నాయకులతో కలిసి డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకు కట్ చేసి పుర ప్రజలకు పంచిపెట్టారు. జయంతి వేడుకలను పురస్కరించుకొని పలువురికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ నాయకులు పాల్గొన్నారు.

## పట్టణ సమస్యలకు సత్వర పరిష్కారం చూపండి



**గూడూర్ రూరల్ మేజర్ న్యూస్:** పట్టణంలో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కోరుతూ సీపీఐ నాయకులు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా విజ్ఞప్తుల దినోత్సవంలో ఆర్డీఓ, ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, పట్టణ కార్యదర్శి షేక్. కాలేషా తదితరులు మాట్లాడుతూ పట్టణంలో ప్రధానంగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం 63 కోట్ల రూపాయలతో కండలేరు క్రీక్ నుండి గ్రావిటీ సిస్టంతో 54 కిలోమీటర్ల దూరంలో ఉన్న గూడూరుకు పైప్ లైన్ తో మంచినీటి సరఫరా ప్రాజెక్టును ప్రారంభించారన్నారు. ఈ ప్రాజెక్టు నిబంధన మేరకు పట్టణానికి 24గంటలూ మంచినీరు అందించాల్సి ఉండగా కేవలం రోజుకు అరగంట మాత్రమే అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో నాశిరకం పైపులను వాడడం వలన నిత్యం పైప్ లీకేజీ సమస్యలతో నెలకు పది రోజులపాటు పట్టణానికి మంచినీటి సరఫరాలో అంతరాయం కలిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజీ అండ్ పీ సంస్థ పట్టణంలో భూగర్భ గ్యాస్ పైప్ లైన్ కోసం సీసీ రోడ్లను పగులగొట్టి గుంతలమయం చేశారన్నారు. ఈ గుంతల్లో పడి అనేకమంది ప్రజలు గాయాలపాలయ్యారని గుర్తుచేశారు. పట్టణ నడిబొడ్డులో శిథిలావస్థకు చేరిన అంబేద్కర్ భవనం స్థానంలో వెంటనే నూతన భవనాన్ని నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. పట్టణంలోని వంట గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు కొంతమంది ప్రజల నుండి సిలిండర్ కు 30 నుండి 50 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు, 7వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎంబేటి చంద్రయ్య మాట్లాడుతూ 7వ వార్డు అశోక్ నగర్లోని ఆడిటోరియంను లెవల్ చేయించాలన్నారు. డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ఓపెన్ ఆడిటోరియంగా నామకరణం చేయాలన్నారు. అలాగే ఆ ప్రాంతంలోని రీడింగ్ రూమ్ ఆక్రమణలను తొలగించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్, ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ లకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సీహెచ్. ప్రభాకర్, జీ. శశి కుమార్, షేక్ కాలేషా, ఎంబేటి చంద్రయ్య, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా, మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా మండల కన్వీనర్ పుట్టినరోజు వేడుకలు



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కామసాని విజయ్ కుమార్ రెడ్డి వేడుకలను సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కామసాని విజయ్ కుమార్ రెడ్డి నివాసం వద్ద పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఏఎంసి చైర్మన్ కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపన నుండి పార్టీ ప్రతిష్ట కోసం హార్నిశలు కృషి చేసిన నాయకుడిగా విజయ్ కుమార్ రెడ్డి ఎన్నో సేవలు అందించాలన్నారు. అదేవిధంగా మండలంలో కార్యకర్తలను నాయకులను కలుపుకుంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, వైస్ ఎంపీపీ కోదండన్, మాజీ వడ్డెర సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్, లక్ష్మీపతి, హరికృష్ణ, మనీ, కొల్లు మోహన్, త్యాగరాజులు, పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే నెలవల రాక

**పెళ్ళకూరు, మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ నేడు ఉదయం 11 గంటలకు పెళ్లకూరు మండలానికి రానున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అన్నపూర్ణ రావు తెలిపారు. మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమమానికి మండలంలోని అన్ని పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజరు కావాలని వారు తెలిపారు.

## శ్రీ బృహ ద్వారాహిదేవి అలంకరణలో శ్రీ వారాహి దేవి అమ్మవారు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువు సమీపంలో గల శ్రీ శక్తి పీఠంలో జరుగుతున్న ఈ వారాహి దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ బృహ ద్వారా హి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పీఠాధిపతులు సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి, రమ్యానంద భారతి మహా స్వామినిలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అమ్మవారి విశిష్టతను తెలియజేసి ఆశీర్వాదాలు అందించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు అమ్మవారి దర్శనం తో పాటు తీరిక ప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# పేదవాడి గుండెల్లో చిరస్మరణీయుడు వైయస్సార్

**పెనుమూరు, మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలు సోమవారం మండలంలోని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మండలంలోని కలవగుంట, తోకల చేను, పెద్ద రాసి పల్లి, గొడుగు మానుపల్లి, చిప్పారపల్లి, పెనుమూరులోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ మహాసముద్రం సురేష్ రెడ్డి మాట్లాడుతూ అపరభగీరతుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని అన్నారు. పేద ప్రజల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం పరితపించేవారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించి పేద ప్రజలకు సుపరిపాలన అందించిన మహానేత వైఎస్ఆర్ అని కొని యాడారు.ప్రతి పేదవాడి గుండెల్లో రాజశేఖర్ రెడ్డి ఉన్నారని రాష్టం లో మైనారిటీ లకు 4% రిజర్వేషన్ తెచ్చింది రాజశేఖర్ రెడ్డి అని అపదలో ఫోన్ చేస్తే 108,104 కుయ్ కుయ్ అంటు ప్రతి గ్రామం లో పేదల చెంతన ప్రత్యేక్షం అవుతున్నయంటే వైయస్సార్ చలువే అన్నారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన కార్యాలయం ఆవరణంలోని వైయస్ విగ్రహానికి పూలమాలయసి ,కేక్ కట్ చేసి నివాళులు వాళ్ళ అర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి కమలాకర్ రెడ్డి, జడ్పీటిసి సభ్యుడు దొరస్వామి యాదవ్, మైనార్టీ కోఆప్షన్ నెంబర్ ఆమీన్,సింగల్ వండో అధ్యక్షులు గోవిందరెడ్డి, మండల యువత అధ్యక్షులు లోకేష్ రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోద రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దూది మోహన్, వైస్ ఎంపీపీ కోదండన్, ఎంపీటీసీ కుసుమ కుమారి, మండల ప్రధాన కార్యదర్శి నారాయణ రెడ్డి, మిట్టూరు దేవరాజులరెడ్డి, బలిజపల్లె నవీన్ కుమార్ రెడ్డి, సర్పంచ్ జయ చంద్రారెడ్డి, పులికల్లు బాలాజీ, మాజీ సర్పంచ్ రామకృష్ణా రెడ్డి, సర్పంచ్ అరుణ, రాజారెడ్డి, నరసింహారెడ్డి, కలవగుంట అనిల్ కుమార్ రెడ్డి, గంగుపల్లి రవి, ఎస్సీ సెల్ దాము తదితరులు పాల్గొన్నారు.



## కుప్పం ప్రజలకు కృతజ్ఞతలు: ఎంపీ దగ్గుముల్ల



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పంలో ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు సోమవారం పర్యటించారు. కుప్పం టీడీపీ కార్యాలయంలో మీడియాతో ఎంపీ మాట్లాడుతూ అత్యధిక మెజారిటీతో గెలిపించిన కుప్పం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటానన్నారు. చిగురుగుంట గోల్డ్ మైన్స్ గురించి సీఎంతో మాట్లాడుతానని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కమార్ మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మరుపురాని మహానేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని పెద్దపంజాణి మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక మండల కేంద్రంలోని నేలపల్లి కూడలిలో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరుగులు పట్టించిన ఘనత మహానేత వై.యస్.రాజశేఖర్ రెడ్డిదే అన్నారు.రైతులకు ఉచిత కరెంటు, పేద పిల్లలకు ఫీజు రీయంబర్స్మెంట్‌తో పాటు కార్పోరేట్ విద్యను అందించాడని ,కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదవాడికి అందించారన్నారు.రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చెయ్యని విధంగా సామాజిక, ఆరోగ్య భద్రత కల్పించి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి గురించి ఆలోచన చేసిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని, అలాంటి మహానేత రాజశేఖర్ రెడ్డి ని కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు.

## 10న ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని బుధవారం ఉదయం 9:30 గంటలకు నిర్వహిస్తారని ఎంపీడీవో శ్రీధర్ నాయుడు తెలిపారు. ఈ సమావేశానికి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వీఎస్ థామస్, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు తప్పుగా హాజరై పూర్తి నివేదికతో హాజరు కావాలని ఆయన తెలిపారు.

## 17న ప్రజాప్రతినిధులకు సన్మాన సభ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికలలో ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ, కురుమ, కురువ సంఘం, షెఫర్డ్స్ ఇండియా ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 17న తిరుపతిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మాన సభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సన్మాన మహోత్సవంలో హర్యాన రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి సవిత, హిందూపూర్ పార్లమెంటు సభ్యులు పార్థసారథి, కర్ణాటక మాజీ మంత్రి ఏ హెచ్ విశ్వనాథ్ తో పాటు మరో 25 మందికి సన్మానం చేయనున్నామన్నారు. కురుబ, కురుమ, కురువ కులానికి చెందిన వారికి కూటమి ప్రభుత్వం రెండు ఎమ్మెల్సీ స్థానాలను, ఐదు నామినేటెడ్ చైర్మన్ పదవులను, టిటిడి పాలకమండలిలో సభ్యులుగా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని కోరారు. ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతి పరిసర ప్రాంతాల్లో భక్త కనకదాస భవన నిర్మానానికి స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి కుమార్, జిల్లా అధ్యక్షులు మంగిరి రెడ్డప్ప, యువజన విభాగ అధ్యక్షులు శ్రీను, రామాంజులు, సుబ్బయ్య, పోతయ్య పాల్గొన్నారు.

## మమ్మల్ని విధుల్లోకి తీసుకోండి: ఆర్టీసీ కార్మికులు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** దశాబ్ద కాలంగా ఆర్టీసీ విధుల్లోకి తీసుకోవాలని అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరుగుతూనే ఉన్నామని ఇప్పుడైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రవాణా శాఖ మంత్రి చొరవ తీసుకుని మమ్మల్ని విధుల్లోకి తీసుకోవాలని ఆర్టీసీ కార్మికులు పివి రెడ్డి, పివై రెడ్డి, కె.ధనంజయ నాయుడు, కె.గంగయ్య విజ్ఞప్తి చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించి హైదరాబాద్ తార్నాక లో ఉన్న హాస్పిటల్లో వైద్య పరీక్షలు నిర్వహించారని, అక్కడి వైద్యాధికారులు ఆర్టీసీ విధి నిర్వహణకు తాము పనికిరామని సిఫార్సు లేఖలు రాశారన్నారు. ఆర్టీసీ డ్రైవర్ గా కాకుండా వివిధ కేటగిరీలకు సంబంధించిన ఉద్యోగ బాధ్యతలు ఇవ్వాలని ఇన్నేళ్లుగా అధికారులు, ప్రజా ప్రతినిధులకు వివరిస్తూ తిరుగుతున్నామన్నారు. ఎవరు పట్టించుకోకపోవడంతో తమ కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 50 మంది, రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల్లో 900 మంది ఆర్టీసీ కార్మికులు ఈ విధంగా విధులు లేక, కుటుంబాలను పోషించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మా సమస్యను సీఎం నారా చంద్రబాబు నాయుడు పరిశీలించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పెన్షనర్స్ సంక్షేమానికి ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల డిమాండ్




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పీపీఎస్ఎస్వీ,శాస్త్రి డిమాండ్ చేశారు. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం ఆఫీసర్స్ క్లబ్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సంఘం బలోపేతం ఎంతో అవసరమన్నారు. సంఘ బలోపేతంతో పాటు ఐక్యత చాటుతూ తద్వారా తమ సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలన్నారు. ప్రస్తుతం నూతనంగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి వాటి పరిష్కారానికి రాష్ట్ర కమిటీ కృషి చేస్తుందన్నారు. డీఆర్ మొత్తం చెల్లింపు, 12వ పీఆర్సీ అమలు, ఐఆర్ ప్రకటింపచేయడం, 11వ పీఆర్సీలో తగ్గించిన అడిషనల్ క్వాంటం తిరిగి పాత పద్దతిలో 70 ఏళ్లు పూర్తి అయిన పెన్షనర్లకు 110 శాతం, 75 ఏళ్లు పూర్తి అయిన వారికి 15 శాతం ఆడిషనల్ క్వాంటం ప్రభుత్వం కల్పించేలా డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఈహెచ్ఎస్ కారుపై అన్ని వ్యాధులకు వెద్య సౌకర్యంతో పాటు మెడికల్ కెమ్లు రెండు నుంచి ఐదు లక్షల వరకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామన్నారు. 2020 ఏప్రిల్ 1 తర్వాత బిర్ అయిన పెన్షనర్ల్కు 11వ పీఆర్సీలో రావాల్సిన లీవ్ ఎన్క్యాష్మెంటల్ డిపరెన్స్ బిల్లులు వెంటనే సంజూరు చేసి చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందన్నారు. . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్. లక్ష్మీనారాయణ, కోశాధికారి పి.నాగరాజు, అసోసియేట్ అధ్యక్షులు ఆర్.రామ్మూర్తి, హనుమంతరావు, గురు రాజారావు, జయరామానాయుడు, జిల్లా అధ్యక్షుడు కేఆర్.శంకర్, కోశాధికారి సిద్దయ్య, నగర కార్యదర్శి వెంకటేశం శెట్టి, కోశాధికారి మునికృష్ణయ్య, సహాయ కార్యదర్శులు రమణప్ప, టి.రమణ, జయలక్ష్మి నవనీతమ్మ, పలువురు రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రదాత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్ఆర్ సిపి నాయకులు నాగభూషణం రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ 75 వ జయంతి సందర్భంగా సోమవారం చౌడేపల్లి పట్టణంలో నిర్వహించిన వైఎస్ఆర్ జయంతి



వేడుకలలో వైస్ యం.పి.పి సుధాకర్ రెడ్డి,వైస్ యం.పి.పి నరసింహాయాదవ్ , నాయకులతో కలసి నాగభూషణం రెడ్డి పాల్గొన్నారు. బస్ స్టాండ్ సర్కిల్ లోని వైఎస్ఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం భారీ కేక్ ను కట్ చేశారు.ఈ సందర్భంగా నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ హయాంలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. వైఎస్ఆర్ బాటలోనే పయనించి వారి ఆశయాలను సాధిస్తామన్నారు. వైఎస్ఆర్ కు భారత రత్న ఇవ్వాలని నాగభూషణం రెడ్డి కోరారు.ఈ కార్యక్రమం లో వైస్.యం.పి.పిలు సుధాకర్ రెడ్డి,నరసింహాయాదవ్, శెట్టిపేట,పెద్దయల్లకుంట్ల సర్పంచులు ఓబుల్ రెడ్డి ,రఘురామి రెడ్డి,నాయకులు కళ్యాణ్ భరత్, శెట్టి పవన్ కుమార్,ఉల్లూరు హరీష్ కుమార్ జంగాలపల్లి వెంకట్రమణ,రుక్మిణమ్మ ,రవికుమార్,శెట్టిపేట శంకరప్ప,ఓబులేశు తదితర నాయకులు పాల్గొన్నారు.

## తొండవాడలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

- ప్రతి కార్యకర్త వైఎస్సార్ ను ఆదర్శంగా తీసుకోవాలి
- మాజీ సింగల్ విండో అధ్యక్షుడు మల్లం చంద్రమౌళి రెడ్డి



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** దివంగత నేత, మహనీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో తనయుడు సీఎం జగనన్న తన ప్రజా రంజక పాలన గత ఐదేళ్ళు కొనసాగించారని మాజీ సింగల్ విండో అధ్యక్షులు మల్లం చంద్రమోహన్ రెడ్డి అన్నారు. చంద్రగిరి మండలం తొండవాడలో సోమవారం వైయస్సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి మునుపెన్నడూ చేయనంతంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి మెరుగైన పథకాలు ప్రజలకోసం తీసుకొచ్చారన్నారు. తండ్రి పాలన స్ఫూర్తితో తనయుడు సీఎం జగనన్న తెలుగు ప్రజలకు నవరత్నాలు అమలు చేశారన్నారు. నిరుపేదలకు భరోసా కల్పించేలా అనేక పథకాలను అమలు చేశారని వివరించారు. సంపూర్ణ అక్షరాస్యతతో రాష్ట్ర తలరాతను మార్చాలని తలంచి అమ్మ ఒడి, విద్యా దీవెన, నాడు - నేడు పథకాలు ప్రభుత్వ విద్యాలయాల ఆధునీకరణ, ఆదర్శ పాఠశాలల రూపకల్పనకు జగనన్న పాలనలో చేపట్టారన్నారు. అంతే కాకుండా రైతులకు అండగా ఉండేలా రైతు భరోసా పథకం, కర్షక, కార్మికులకు ఉచిత భీమా, 108, 104, ఆరోగ్య శ్రీ ద్వారా మెరుగైన వైద్య సేవలు వైయస్సార్, వైఎస్ జగన్ పాలనలో అందాయని ఆయన వెల్లడించారు. పేదల అభ్యున్నతి కోసం మాజీ ముఖ్యమంత్రిలు వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాల అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొందు సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్ ఆచారి, మదన్ మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, నటరాజ ఆచ్చారి, సురేష్, నిఖిల్, బొందు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోని గుర్తించాలి

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలో గుర్తించి తగిన వైద్యం తీసుకుంటే పూర్తిగా నయం చేసుకోవచ్చని తిరుపతి సిమ్స్ హాస్పిటల్ ఆంకాలజీ వైద్య విభాగం వైద్యులు డాక్టర్ స్రవంతి తెలిపారు. ప్రతి మహిళ రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని ఆమె సూచించారు. శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ మొబైల్స్ క్యాన్సర్ స్కానింగ్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం రాయల్ పురం సచివాలయం కార్యాలయంలో ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. చంద్రగిరి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున మహిళలు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి డాక్టర్ స్రవంతి, వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూతిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ మొబైల్స్ క్యాన్సర్ స్కానింగ్ యూనిట్ ఆధ్వర్యంలో అనేక ప్రాంతాల్లో ప్రతిరోజుమహిళలకు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అవసరమైతే తిరుపతి సిమ్స్ ఆసుపత్రిలో వారికి ఉచితంగా క్యాన్సర్ వైద్యం అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిమ్స్ ఆస్పత్రి క్యాన్సర్ వైద్య విభాగం వైద్యులు సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ అధ్యాపకుల పదోన్నతులు

### నోటిఫికేషన్ విడుదలపై ఏబిఆర్ ఎస్ఎం హర్షం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ, ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్‌కు పదోన్నతులుకు కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. దీనిపై అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహాసంగ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి.రామిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంగినేని రంగనాథ్ హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రతినిధి బృందం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరబ్ గౌర్, కాలేజీ ఎటి కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్‌కి వినతి పత్రాలు అందజేశారు. నోటిఫికేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 284 ప్రభుత్వ, 105 ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న దాదాపు 1200 మంది అధ్యాపకులు పదోన్నతుల పొందే అవకాశం ఉందని ఏబీ ఏబిఆర్ఎస్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి ఉన్నత విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి సౌరబ్ గౌర్, కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్‌కి ఏబిఆర్ఎస్ఎం కృతజ్ఞతలు తెలియజేశారు.

## టీడీపీ నేత మధు రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలంలోని కొందూరు గ్రామంలో సోమవారం వాకాడు మండల టీడీపీ అధ్యక్షులు దువ్వూరు మధు రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగా యి. నెల్లిపూడి పంచాయతీ వెంకటరెడ్డి పాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఎంబేటీ పోలయ్య ఎంబేటీ రమేష్, కావలి శీనయ్యలు మధు రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు.



## వ్యాధులు నివారణకు పటిష్ట చర్యలు

### లార్వా నియంత్రణతో పాటు మందులు పిచికారి చేపట్టాలి

### కమిషనర్ అదితిసింగ్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో డెంగ్యూ మలేరియా వ్యాధులు నివారణకు పటిష్ట చర్యలు చేపడుతూ.. లార్వా నియంత్రణతో పాటు మందులు పిచికారి చేస్తూ కాలువల్లో బ్లీచింగ్ చల్లించాలని, నీరు నిల్వవుండ కుండా పరిశీలించాలని, డ్రైన్లు అన్ని సాఫీగా ప్రవహించేలా ప్రతిష్ట చర్యలు తీసుకోవాలని శానిటేషన్, ఇంజనీరింగ్ అధికారులను కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ ఆదేశించారు. ఇవాళ డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఐ.ఎస్.మహల్ ప్రాంతంలో పరిసరాలను, నెహ్రూ నగర్, బొమ్మగుంట ప్రాంతాలను సోమవారం కమిషనర్ పరిశీలించారు. ఏ.ఎన్.ఎంలు, హెల్త్ వర్కర్లు, హెల్త్ సెక్రటరీలు, అమ్నెటి సెక్రటరీలు, శానిటేషన్ సెక్రటరీలు, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ చాలా జాగ్రత్తగా నిరంతరం వార్డులను, ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

ఎక్కడైన డ్రైనేజి నీరు ప్రవహించని స్థలాలను గుర్తించి అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఇండ్ల ముందర పాడైన కూలర్లు, ప్లాస్టిక్ బకెట్లు, కుండీల్లో నీరు నిల్వవుండ కుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని ప్రజలకు స్వయంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిఈ తెజస్వీ, శానిటరి సూపర్ వైజర్ చెంచెయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ప్రజలకు సేవలు అందించండి

### మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు తొట్టంబేడు మండలం, పెద్ద కనపర్తి గ్రామపంచాయతీ సచివాలయ కార్యదర్శి మాధురి గారు ఆహ్వానం మేరకు ఆమె ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభకు గ్రామస్తులందరూ సచివాలయంలో హాజరై పలు సమస్యలను అధికారులు నాయకులు దృష్టికి తీసుకురాగా ఆ సమస్యలన్నింటినీ త్వరితగతిన సత్వరమే, న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు మాట్లాడుతూ ఈ పంచాయతీలో మాజీ మంత్రి దివంగత నేత బొజ్జల గోపాల కృష్ణారెడ్డి హయాంలో 7 కోట్ల రూపాయల తో బ్రిడ్జి నిర్మాణం, 50 లక్షలు సిమెంట్ రోడ్లు, వాటర్ ట్యాంకులు, స్కూల్ భవనాలు, చెరువు మరమత్తులు, చిన్న కనపర్తి గ్రామానికి తారు రోడ్ నిర్మాణం, చేపట్టిన గొప్ప ఘనత బొజ్జల కుటుంబంకి దక్కిందని కొనియాడారు. అనంతరం పింఛన్లు, రేషన్ కార్డులు, వికలాంగులకు సదరన్ సర్టిఫికెట్లు, విద్యార్థులకు స్కూల్ సర్టిఫికెట్లు, చనిపోయిన వారికి డెత్ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రాలు అర్హులైన వారికి హౌసింగ్ నిర్మాణాలు, రైతులకు రెవెన్యూపరంగా సర్వేలు గ్రామంలో డ్రైనేజీ పనులు, ఆరోగ్య కేంద్రంలో రోగులకు సేవలం దించాలని మండల పార్టీ అధ్యక్షులు మురళి నాయుడు అధికారులను సూచించారు. మీకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి అభివృద్ధికి అండగా ఉంటారని, అధికారులకు ఎటువంటి సహకారం కావాలన్న మండల నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళినాయుడు, కనపర్తి చలపతి, రఘురామయ్య, శేఖర్, బత్తెమ్మ, రమాదేవి, వెంకటరాయలు, సుబ్బాచారి, విమలమ్మ ,సుబ్రహ్మణ్యం, కస్తూరయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహానేత వైయస్సార్‌కు ఘన నివాళి

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులో ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఆ మహానేత పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వర్ణముఖి బ్రిడ్జి కమ్ బ్యారేజీ సమీపంలోని స్థానిక అశోక్ పిల్లర్ సెంటర్లో వున్న వైయస్సార్ విగ్రహం వద్ద మండలానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడవలూరు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఒక బ్రాండ్ అంబాసిడర్ లోని పేర్కొన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పార్టీలకు అతీతంగా పక్కా గృహాలు మంజూరు చేయడమే కాకుండా, పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా పేద ప్రజలకు ఉన్నత చదువులు అభ్యసించేందుకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. వాకాడు లోని ప్రభుత్వ ఆసుపత్రి లోని వైసీపీ నాయకులు రోగులకు పాలు, రొట్టెలు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వి వెంకట రమణయ్య, నేదురుమల్లి హిమ కుమార్ రెడ్డి, దువ్వూరు భార్గవ్ రామ్, ఏనుగు సుధాకర్ నాయుడు, మాజీ ఎంపీటీసీ బందిలి వెంకటయ్య ఉప సర్పంచ్ అట్ల శ్రీహరి పాల్గొన్నారు.



## ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జన్మదిన వేడుకలు మండలం అంతట వైసీపీ నేతలు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడా లో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని నినాదాలు చేస్తూ కేక్ కట్ చేసి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జడ్పిటిసి శ్రీనివాసులు, ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి, మాజీ రెస్కో చైర్మన్ చక్రపాణి రెడ్డి, మండల అధ్యక్షులు వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాని, వైఎస్ ఎంపిపి పట్టాభి, సర్పంచ్ ఏ వి జయరాం వెంకట్రాంరెడ్డి జ్యోతి రామకృష్ణారెడ్డి పలువురు సర్పంచులు ఎంపీటీసీలు మాజీ స్టేట్ డైరెక్టర్లు నాగమ్మ చంగప్ప అశ్వత్ నారాయణ, పలువురు, కార్యకర్తలు, వివిధ హోదాలో ఉన్న నాయకులందరూ హాజరై మహా నాయకుడికి జోహార్లు తెలియజేశారు.



